THE ANDHRA PATRIKA-MADRAS.

కృష్ణా జిల్లా పంచాయతీ మహాసభ

—4 వ పేజీ

ఆంధ్రపత్రిక

318 37

దేశంలో క్రమశః కంట్రోళ్లసడలింపు

—3 వ పేజీ

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 209

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO.

శనివారం 1-11-1952 వెల 1 అణా. హోలీ 0-1-2.

చేనేతపరిశ్రమకు ధోవతులు చీరెల ఉత్పత్తి కేటాయింప సంకల్పం

శాసనసభలో తీర్మానం ప్రతిపాదింప ప్రభుత్వ ఆలోచన

మద్రాసు, అక్టోబరు 31 : మదరాసు అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన వెంటనే చేనేతపరిశ్రమకు చీరెలు, ధోవతుల నేతఉత్పత్తి కేటాయింపులని ప్రభుత్వముచేసిన ప్రతిపాదనను గురించి [illegible] ముందుగానే ఒక తీర్మానము ప్రతిపాదించబోతున్నట్లు [illegible] అయితే ఈ తీర్మానము మొదటిరోజునే ప్రతి[illegible] చేసిన తర్వాత ప్రతిపాదించాలా అన్నది ఇంకినూ [illegible] కూడా తెలుస్తుంది. ఈ తీర్మానమునకు అన్నిపా[illegible] అభిస్తుందనే ప్రభుత్వపక్షంవారు ఆశిస్తున్నారు. [illegible] ప్రభుత్వానికి మద్రాసుప్రభుత్వం ఇదివరకు [illegible] పంగతి పాఠకులకు విదితమే.

[illegible] లూకా [illegible] గెసు అభ్యర్థన

[illegible] అక్టోబరు 28: [illegible] జరిగిన హిం[illegible] నేతకాంగ్రెసు [illegible], చేనేత పరి[illegible] తులు ఉత్పత్తి [illegible] రతప్రభుత్వాన్ని [illegible] భారు.

[illegible] అభివృద్ధికి శ్రద్ధ [illegible] కృషిచేస్తున్న ముఖ్యమంత్రి [illegible] పరిశ్రమ రక్షణ విషయం [illegible] మొదలగిన ఆచార్య [illegible] అభినందిస్తూ తీర్మా[illegible]

[illegible] వారికి నూలు సరఫరా చేయా[illegible] ప్రభుత్వావసరాలకు చేనేత [illegible] నేకొనవలెనని, చేనేత వస్త్రములు [illegible] అమ్మకం పన్ను తొలగించాలని [illegible] తీర్మానాలు చేశారు.

[illegible] వంబరు 1 నుండి 7 వరకు తాలూ[illegible]లో చేనేతవారం జరుపుటకు నిర్ణ[illegible]

[illegible] మాత్రము గల సెట్టు కొనవలసి[illegible] 1/-స్త్రీ, సేల్సు టాక్సు న్నూ [illegible]ంచి పొందవచ్చును.

[illegible] కారణము [illegible] పకయే ఒకటినిగా [illegible] టెండర్లను గాని నిరాకరించి [illegible] పరిం టెండింగ్ ఇజన్ [illegible] కమిటీ మద్రాసు ఎ[illegible] లను [illegible] ప్రాంతాలు [illegible] ఆర్.

[illegible]లో ఎన్నికల కమిషన్ నిర్ణయం

[illegible]ఢిల్లీ, అక్టోబరు 30: గడచిన [illegible] ఎన్నికలలో పాల్గొన్న 14 [illegible]కీయ పక్షాలలోను ఇకముందు [illegible] చేటిని యావద్భారత రాజకీయ [illegible]గా గుర్తించాలి అనేది ఎన్నికల [illegible]న్ త్వరలో నిర్ణయించగలదని [illegible]న్నది. ప్రజా ప్రతినిధులసభ [illegible]లలో ఏ పార్టీకి ఎన్నిసీట్లు [illegible]యి అనే దాన్ని బట్టి ఈ [illegible]ట్టుబాటు జరుగుతుంది.

[illegible]లు సోషలిస్టుపార్టీలు ఏకమైన [illegible] పార్టీగా ఏర్పడేనా? ఇకముందు జరిగే 10—11— తమపార్టీకి ఏ మి సంకే[illegible] 3 గంట ఇవ్వాలని కోరుతున్నారు? [illegible]టెండువలసిందని ఎన్నికల కమిషన్ [illegible]లో పోట్టుపార్టీకి ఇ. ఎస్. పి. పార్టీకి [illegible] చెల్లింపుగా లేఖలు వ్రాసింది.

[illegible]సెట్టు [illegible]చిన జనరల్ ఎన్నికలలో 6 [illegible] చెల్లింపు కమ్యూనిస్టులతో సహా నూటికి [illegible] పైన [illegible] పోట్లుకూడా రాలేదు, అందు[illegible] మెంటులో ఈ సారీలలో అనేకం యావ[illegible] ఇంద్రత రాజకీయపక్షాలుగా గుర్తించ[illegible] పోవచ్చునని విషయజ్ఞులవల్ల [illegible]ప్పడ[illegible]న్నది.

[illegible]ర్లింగ్ ప్రాంత వ్యవ[illegible] సాయాభివృద్ధి

[illegible] న్నెల్లు సమాలోచన పరిశీలన

[illegible], అక్టోబరు 29 : నవంబరు [illegible]లో ప్రధాన మంత్రులు [illegible] మైదవ్వరు బాగు [illegible]లోని వ్యవసాయక, వ్యవసాయక [illegible]ధిని గూర్చిన సమస్యను చర్చించ [illegible]లున్నది. ఈ చర్చలకు [illegible] సంబంధించినంతలో ఈ [illegible]లో [illegible] కాం[illegible] సమస్యలు [illegible]

ఖరే అరెస్టు

నాగపూర్, అక్టోబర్ 31 : అఖిల భారత హిందూమహా సభాధ్యక్షుడూ, పార్లమెంటు సభ్యుడూ అయిన డా॥ ఎన్. బి. ఖరే నేటి ఉదయం ఇక్కడ అరెస్టుచేయబడి నాగపూర్ సెంట్రల్ జైలుకు తీసుకునిపోబడ్డారు.

ఈ వేళ యిక్కడ సెంట్రల్ బోర్డ్-పాకిస్థాన్ క్రికెట్ పోటీ ప్రారంభమవుతున్నది. పాకిస్థాన్ ప్రభుత్వం తనకు ఇష్టంలేని జనాభాను దేశంలోనుంచి పారదోలుతుండగా, పాకిస్థాన్ క్రికెట్ జట్టు [illegible] ఆహ్వానించినందుకు ఒకరోజు లాంఛన ప్రాయంగా క్రికెట్ గేటుదగ్గర పికెటింగ్ చేస్తానని ఈయన ప్రకటించారు.

అమెరికన్ టాంకుల రైలుకు బెర్లిన్‌లో నిప్పంటించడం

బెర్లిన్, అక్టోబరు 30: తూర్పు జర్మన్ ప్రాంతంలో నుంచి పశ్చిమ బెర్లిన్‌కు 8 టాంకులను తీసుకుని వెడుతున్న ఒక ఆక్రమణ గుడ్సు రైలును తూర్పు జర్మన్ పోలీసు సిబ్బంది అడ్డగించారు. ఆ టాంకుల బరువును రైలు మార్గం భరించలేకపోయింది. ఆ రైలుకు నిప్పంటించి ఆ రైలును ధ్వంసం చేశారు. 15 రోజుల క్రిందట ఇటువంటి టాంకుల రవాణాకు వారెటువంటి అభ్యంతరమూ చెప్పలేదు.

అబూ ప్రాంత భవిష్యత్తు

కేంద్ర హోంమంత్రికి రాజస్థాన్ ప్రతినిధుల విన్నపం:

జైపూర్, అక్టోబర్ 30: అబూ పర్వత ప్రాంతం రాజస్థానుకు చెందాలా, బొంబాయి (గుజరాత్ ప్రాంతం)కి చెందాలా అనే సమస్యమీద కేంద్ర హోంమంత్రి డాక్టరు కైలాస నాథ్ కట్జూ నేడు రాజస్థాన్ ప్రతినిధుల వాదాన్ని విన్నారు. ప్రస్తుతం బొంబాయి రాష్ట్రంలో కలపబడ్డ ఆ తాలూకాను త్వరలో రాజస్థాన్‌లో కలపాలని వారు హోంమంత్రికి విన్నవించుకున్నారు.

ప్రజల యోగక్షేమాలు దృష్ట్యా అజ్మీర్ రాష్ట్రాన్ని రాజస్థానులో కలపాలని కూడా వారు కోరినట్లు తెలుస్తున్నది. అజ్మీర్ ఇప్పుడు కేంద్ర పాలిత రాష్ట్రం (సి తరగతి)గా ఉన్నది.

హోంమంత్రి అజ్మీర్ వెడుతూ దారిలో ఇక్కడ కొన్నిగంటలు ఆగగా రాజస్థాన్ ప్రతినిధులు ఆయన్ని కలుసుకున్నారు. ఇందులో రాజస్థాన్ ఎసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడు జైనారాయణ్ వ్యాసి, ప్రతిపక్ష నాయకులు ఇంద్రనాథ్ మోడీ, కున్వర్ జస్వంత్ సింగ్‌లు ఉన్నారు.

సూడాన్ స్వయం నిర్ణయాధికారం

ఉమ్మాపార్టీతో ఈజిప్టు ప్రధాని ఒడంబడిక

ఇండియా పాకిస్తాన్ ప్రభృతి రాజ్యాల పర్యవేక్షణ క్రింద సుడాన్‌లో ఎన్నికలు

కైరో, అక్టోబరు 30: సూడాన్‌కు తనను తాను పరిపాలించుకునే అధికారమే కాక తన భవిష్యత్తును తాను యథేచ్ఛగా నిర్ణయించుకొనే హక్కువున్నదని ఈజిప్టు గుర్తించింది. ఈజిప్టు ప్రధానమంత్రి జనరల్ మహమ్మద్ నజీబ్‌కూ, ఉమ్మాపార్టీ ప్రతినిధి సయ్యద్ సర్ అబ్దుల్ రహమాన్ ఎల్ మెహదీకీ ఈ విషయమై గతరాత్రి యీ విధంగా ఒక ఒడంబడిక జరిగినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఒకటి, సూడాన్‌లో ముందు పూర్తిగా సూడాన్ దేశీయులతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసి స్వయం పరిపాలనను నెలకొల్పాలి. రెండు, సూడాన్ ప్రజలకు తమ భవిష్యత్తును తాము స్వేచ్ఛగా నిర్ణయించుకొనే అధికారం వుందని ఈజిప్టు గుర్తిస్తున్నది. మూడు, పరిపాలనావ్యవస్థను సూడాన్ ప్రజలుపరం చేసి, ఈజిప్షన్ సైన్యాలను బ్రిటిష్ సైన్యాలను సూడాన్‌నుంచి ఒక నిర్ణీత వ్యవధిలోగా ఉపసంహరించివేయాలి. ఆ పిమ్మట, సూడాన్ ప్రజలు తమ భవిష్యత్తు ఏమి కావాలో అనేది నిర్ణయించుకోవడానికి వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలి.

నాలుగు, సూడాన్‌లో స్వయం పరిపాలన ప్రవేశపెట్టిన వెంటనే సూడాన్ సైన్యాన్ని ఈ క్రింది రీతిగా సవరించాలి:-

(అ) బ్రిటిష్ గవర్నరు జనరలు తాను స్వయంగా లేక ఒక కమిటీ ద్వారా తన అధికారాలను నిర్వహించాలి. ఈ కమిటీలో సూడాన్ ప్రతినిధులు ఈజిప్షన్ ప్రతినిధులు సభ్యులుగా వుంటారు. మంత్రివర్గం కమిటీలు అధిక సంఖ్యాకులు ఎట్లా చెబితే [illegible] నడుచుకోవాలి.

(ఆ) ఒక లెటస్టమైన "కంట్రక్టుటీ" [illegible] క్రింద 1952 వ సంవత్సరంలోగా పార్లమెంటుకు ఎన్నికలు జరగాలి. ఈ కమిటీలో సూడాన్, ఈజిప్టు, బ్రిటన్, ఇండియా పాకిస్థాన్ ప్రతినిధులు ఒక్కొక్క దేశానికొక్కరు చొప్పున మొత్తం [illegible] సభ్యులుగా వుంటారు. [illegible] నియోజకవర్గాలలోను ఎన్నికలు [illegible] బద్ధంగా సక్రమంగా జరిగేటట్లు [illegible] బాధ్యత ఈ కమిటీమీద వుం[illegible]. అవసరమైతే ఈ కమిటీ వేరే [illegible] కమిటీలనుగూడా నియ[illegible]చవచ్చు.

(ఇ) [illegible] పాలనా వ్యవస్థను సూడాన్ సైన్యీకరించటం అనే [illegible] ఈ సమస్య నిర్వ[illegible] కార్యాలయ [illegible] కార్యక్రమ [illegible] తెలుపు[illegible]

[illegible]సే నిర్ణయాలను ప్రభుత్వం శిరసావహించవలసి వుంటుంది.

(ఈ) దక్షిణ సూడాన్‌లోని కెరాగాలిలోపాటు ఉత్తర సూడాన్‌లోని నిరక్షరాస్యులు [illegible] వర్గాలలోనూ సూడాన్ ఎన్నికలు జరగవలసి. అంటే ప్రస్తుతం ప్రతిపాదించబడినట్లు జ్యాంగం లో చెప్పినట్లుగా నూటికి [illegible] నియోజక వర్గాలలో మాత్రమేకాక నూటికి 33 నియోజక వర్గాలలో ప్రత్యక్ష ఎన్నికలు జరపవలసి వుంటుంది. అయితు, సూడాన్ భవిష్యత్తును నిర్ణయించడానికి ఒక కొత్త రాజ్యాంగ పరిషత్తును ఎన్నుకోవాలి.

ఈజిప్టుతో కలవటమూ లేక స్వతంత్రంగా వుండటమా అనేది ఈ పరి

(2 వ పేజీ తరువాయి)

కొమరవోలుగ్రామంలో ఇద్దరి హరిజనుల హత్య

మరోయిదరి ప్రముఖుల దుస్థితి

(స్వకీయ విలేఖరి)

గుడివాడ, అక్టోబరు 30: ఇక్కడికి నాలుగుమైళ్ల దూరంలో పామర్రు పోలీసుస్టేషన్ హద్దుల్లో ఉన్న కొమరవోలు గ్రామమందు గతరాత్రి పెద్దదొమ్మిజరిగినది. దొమ్మిలో పాతపాటి ఆనందం, పాతపాటి చిన్నబ్బాయి అనే యిద్దరు హరిజనులను కొట్టి బల్లెములతో పొడిచి చంపారు.

పాతపాటి దేవసహాయం, దేవరపల్లి వెంకట సుబ్బయ్య, కర్రె సుబ్బయ్య గుడివాడ పీడేలు, యింకోరు, తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో, దేవరపల్లి వెంకటసుబ్బయ్య, పాతపాటి దేవసహాయం గారలస్థితి ప్రమాదకరంగా ఉన్నది. గాయపడిన వారందరినీ, గుడివాడ ఆస్పత్రిలో చేర్చారు. మెడికల్ ఆఫీసరు యస్. వి. జగన్నాథరావుగారు చికిత్స చేస్తున్నారు. సబ్-మేజిస్ట్రేటు సి. ఎస్. ఆర్ శర్మ మరణవాంగ్మూలం తీసుకొన్నారు. డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు సి. రాఘవరావు, సర్కిల్ ఇన్‌స్పెక్టరు అనుగ్రహం గారలు దర్యాప్తు చేస్తున్నారు జిల్లా పోలీసుసూపరింటెండెంటు, కె. ఆర్. సహానీ కైకలూరు ఇన్‌స్పెక్టరుకు వెడుతూ యీ సమాచారం తెలిసి, అవూరువెళ్ళారు.

ఈ దొమ్మి సందర్భంలో కొందరిని అరెస్టుచేసినట్లు, కొందరు పరారీలో ఉన్నట్లు తెలియవచ్చింది.

తెలంగాణా కమ్యూనిస్టుల డిటెన్షన్

ప్రభుత్వానికి సుప్రీం కోర్టు నోటీసు

న్యూఢిల్లీ, అక్టోబరు 31 : తెలంగాణా కమ్యూనిస్టులు 8 మంది పెట్టుకున్న దరఖాస్తును పురస్కరించుకుని, వారిని ఎందుకు విడుదల చేయరాదో రెండు హైకోర్టులో సంజాయిషీ చెప్పకోవలసిందని సుప్రీంకోర్టు నేడు హైదరాబాద్ ప్రభుత్వానికి నోటీసు ఇచ్చింది.

"పాత ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం కింద నిర్బంధించ బడ్డవారిని చట్టానికి సవరణ చేసిన ఏడాదివరకూ గానీ (1-4-1953 వరకూ), లేక అంతకు ముందుగానే ఒక తేదీని లోగడ ఉత్తర్వు నిర్ణయించే వుంటే ఆ తేదీవరకు గానీ మాత్రమే డిటెన్షన్‌లో ఉంచవచ్చునని సవరణ చట్టం నిర్దేశిస్తున్నది. ఈ డిటెన్యూలను 1952 సెప్టెంబర్ 30 వరకూ నిర్బంధించాలని లోగడ ఉత్తరువు నిర్దేశించింది. కాబట్టి ఆ తేదీకి తరవాతి వారిని డిటేన్ చేయటం అక్రమం" అని వారి తరఫున వాదించబడ్డది. (యు. పి. ఐ.)

కేంద్ర మంత్రివర్గంలో మార్పులు జరగవు

న్యూఢిల్లీ, అక్టోబరు 29 : కేంద్ర మంత్రివర్గంలో స్థానాలు మార్పులు కానున్నట్లు కొన్ని పత్రికలలో అడపదడప ప్రకటించ బడుతూన్న వార్తలలో యథార్థం లేశమున్నూ లేదని, ఈ వేళ యిక్కడి అధికారవర్గాలు ప్రకటించబడింది.

పంచాయతీ ఎన్నికలు

మదరాసు, అక్టో 31 : రాష్ట్రంలో పంచాయతీల ఎన్నికలకు ఏర్పాట్లు చురుకుగ జరుగుతున్నాయని స్థానిక పాలనమంత్రి శ్రీ శంకరరెడ్డి ఇవ్వాళ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

"ప్రస్తుతపు పంచాయతీలకు ఎన్నికల జరిగి పుష్కరం అయింది. పంచాయతీ ఎన్నికలకు రహస్య ఓటింగ్ విధానము అమలుజరిపిన ఎన్నికలు రెండుసంవత్సరములకుగాని పూర్తికావనీ, అదీగాక చాలఖర్చు అవుతుందనీ మంత్రిగారు పంచాయతీల ఎన్నికలకు రహస్య ఓటింగ్ విధానమును ఎందుకు అమలు జరుపకూడదని అడిగిన ప్రశ్నకు సమాధానంగ చెప్పారు.

హైద్రాబాదు సంస్థానంలో మద్యనిషేధం

ఇప్పట్లో తలపెట్టబడదని మంత్రి రంగారెడ్డి అభిభాషణ

భద్రాచలం. అక్టోబరు 29 : భద్రాద్రిరాముని దర్శనార్థమై [illegible] గా నిన్న ఇక్కడికివచ్చిన [illegible] దరాబాదు ఆబ్కారీమంత్రి [illegible] వెంకట రంగారెడ్డిగారు ఇ[illegible] కావిలేఖర్లతో ముచ్చటిస్తూ [illegible] హైనరాబాదునందు ఏమ[illegible] నిషేధాన్నిగాని ప్రవేశపెట్ట[illegible] అనలులేదని, అందుకు [illegible] సంస్థానం ఖజానాకు 12 [illegible] నష్టంవస్తుందనీ చెల్లడించా[illegible] నంలో అమలునందున్న ఎగు[illegible] కాలు 1954 మధ్యకాలానికి [illegible] యని కూడ ఆయన ఉద్ఘాటిం[illegible]

ప్రాక్‌పాశ్చాత్యుల విభేదం అర్థరహి[illegible]

లండన్, అక్టోబరు 29 : [illegible] భుత్వ ఉపాధ్యక్షుడు డా॥ [illegible] ష్ణన్ ఈ వేళ యిక్కడ [illegible] నై. ఎం. సి. ఏ. అధ్వర్యాన [illegible] ఒక సమావేశంలో ఉపన్యసిస్తూ ప్రాక్ పాశ్చాత్యులు సామరస్యాన్ని సాధించాలనీ, యుద్ధాలూ వైషమ్యాలు నాగరికతా లక్షణాలలో చేరవని అన్నారు.

"ఆసియా యూరప్‌ల మధ్య తారతమ్యాలు ఎంచడం అన్యోన్య స్వభావ వైరుధ్యాలను ఎత్తి చూపడం పరిపాటిగా వస్తోంది. కాని లోతుపోయి విచారిస్తే, ఈ విభేద కల్పనకు ఎంత మాత్రం ఆధారంలేదని స్పష్టం అవుతుంది. ఆసియా అంతర్ముఖం అనీ యూరప్ బహిర్ముఖం అనీ ఒకటి సాత్వికమనీ, రెండవది రాజసికమనీ, ఒకటి జడమనీ, రెండవది చైతన్య వంతమనీ ఇలా ఎన్నో తారతమ్యాలు ఉదాహరించ బడుతున్నాయి. [illegible] ఇట్టి పలి చరిత్రేమానినా, పూర్వపు చరిత్రే చూసినా, పైనా ఇండియాలలో అఖండమైన మేధావులూ సాత్త్వికులు పుట్టుగు వున్నారని స్పష్టం అవుతుంది.

దక్షిణఆఫ్రికా జాత్యహంకారాన్ని చర్చించడం అక్రమం

ఈసమస్యనుగూర్చిచర్చించేఅధికారం సమితికి లేదని కామన్స్‌లో బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటన

లండన్, అక్టోబరు 30: జాతిభేద ధర్మాన్నిగూర్చి ఐక్యరాజ్యసమితి చర్చలకు పూనుకోవడం అక్రమము, అసంబద్ధము అని బ్రిటిష్ ప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ ప్రభుత్వం తరఫున కామన్సుసభలో కామన్వెల్తు సంబంధాల ఉపకార్యదర్శి జాన్ ఫాస్టర్ ప్రకటించారు.

ఈ సమస్య, ఈ సమస్యతోపాటు [illegible]ద. ఆ. భారతీయుల సమస్య సమితి రాజకీయ సంఘంలో నవంబరులో చర్చకు వస్తున్నాయి. ది॥ ఆ॥ భారతీయుల సమస్యను గూర్చి నవంబరు 8 వ తేదీనాడు చర్చ జరుగునట్లు నేడు సమితి కార్యక్రమంలో ప్రకటితమైంది. ఈ సంఘం ఎజెండాలో చర్చనీయాంశాలు ఈ విధంగా వున్నాయి. (1) ది॥ ఆ॥ భారతీయుల సమస్య (2) ద. ఆఫ్రికాలో జాతిభేద విధానాలు.

ఈ సమస్యల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వం పైఖరి యేమిటనే నేడు కార్మికపక్షం సభ్యులు ఇచ్చిన నైట్ కామన్సు సభలో ప్రశ్న వేసింది. ఆ ప్రశ్నకు సమాధానం ఇస్తు జాన్ ఫాస్టర్ సమితికి ఈ సమస్యలను చర్చించే అధికారంగాని, దక్షతగాని లేదన్నారు. ఈ సమస్యలను గూర్చి చర్చ జరగడం అసంబద్ధమని, అక్రమమని, సమితిలో బ్రిటిష్ ప్రతినిధివర్గానికి ఆదేశాలు వెళ్లినట్లుగూడా ఈయన వ్యక్తంచేశారు.

ప్రతిఘటనకు కాంగ్రెసు స్థాపన

బ్లాంఫాంటెన్, అక్టోబరు 29 : బ్రిటిష్ ప్రొటెక్టరేట్ అయిన బసూటోలాండును ద. ఆఫ్రికాకలుపుకోకుండా నిరోధించడానికి బసూటోలాండ్ ఆఫ్రికన్ కాంగ్రెస్ అనే సంస్థ యేర్పడింది. బసూటోలాండును ద. ఆఫ్రికాలో కలిపి వేయాలి. ద. ఆఫ్రికా [illegible]

పశ్చిమ న్యూగినీపై అధికారాన్ని వదులుకోము

డచ్చి ప్రభుత్వ స్పష్టీకరణ

హేగ్, అక్టోబర్ 30: హాలెండ్ పశ్చిమ [illegible] మీద తన అధికారాన్ని వదలుకొనటంకానీ, తగ్గించుకొనటంకానీ చేయదని డచ్చి ప్రభుత్వం అధికారపూర్వక ప్రకటనలో తెలియజేసింది.

ఈ కారణంవల్ల, ఆ ప్రాంతాన్ని గురించి ఇండోనీషియాతో సంప్రదింపులు ప్రారంభించటానికి తగిన కారణం లేదని ఆ ప్రకటన స్పష్టపరిచింది.

1949 నవంబర్‌లో ఇండోనీషియాకు స్వాతంత్ర్యం ఇవ్వబడినప్పటి [illegible] పశ్చిమ న్యూగినీసమస్య ఉభయులకూ వివాదకారణంగా నే [illegible]ది. సమితి కమిషన్ అధ్యర్యాన [illegible] సంప్రదింపుల్లో, ఏకాదివరకూ [illegible] ప్రతిపత్తి యథాతథంగా నే [illegible]వాలనీ, ఆ తరవాత సంప్రదింపుల [illegible] నిర్ణయం కావాలనీ నిశ్చయించ [illegible] అయితే ఇంతవరకూ ఒప్పందం [illegible] వ్యక్తం [illegible]

ప్రణాళిక అమలు

సలహాదారులుగా [illegible] తెనుగు ప్రము[illegible]

న్యూఢిల్లీ, అక్టోబరు 30 [illegible] ప్రణాళిక అమలుకొ[illegible] ఈ క్రింది [illegible]ముగురిని సలహాదారులు [illegible] టానికి ప్రభుత్వం ప్రయత్నిస్తు[illegible]నట్లు తెలుస్తోంది. శ్రీయుతులు, [illegible] చి. రామమూర్తి, [illegible] నారాయణరావు, [illegible] మద్రాసులో [illegible] గిన ప్రణాళిక అమలుకొ[illegible]

ఇండియా తూర్పు పశ్చిమ సరిహద్దుల బలహీనత

సేనలు తగ్గింపు ప్రమాదమని జనరల్ కరియప్ప

కోల్హాపూర్, అక్టోబరు 30: ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల్లో భారతదేశ సేనలను తగ్గించటం క్షేమంకాదు. [illegible] లోనూ, తూర్పు పశ్చిమ సరిహద్దులకు సురక్షితగల పరిస్థితి [illegible] విదేశదాడులకు గురికాగల పరిస్థితి ఉన్న ఈ సమయంలో యిది [illegible] పనికిరాదు. అని భారత భూసైన్యానికి [illegible] జనరల్ కరియప్ప [illegible] విలేఖరులతో ముచ్చటిస్తూ [illegible] రించారు.

"[illegible] పంచవర్ష ప్రణాళికలో [illegible] స్వర్గంగా [illegible] రేటంతి వరకూ [illegible] యాక్షన్ బలమైన సైన్యం [illegible] అయితే, ప్రపంచ దేశాల [illegible] నిర్మాణ కార్యక్రమంలో [illegible] కావాలని [illegible] సైన్యం నిజంగా ప్రజలసొత్తు. [illegible] జనరల్ కరియప్ప [illegible]

"EXHIBITION" [illegible]

అఖిల భారత ఖద్దరు, స్వదేశీ, పారిశ్రామిక ప్రదర్శనము. 1952-53

కాంగ్రెస్ మైదానము, [illegible] రాము-[illegible]

[illegible] ప్రత్యేక స్థానములు [illegible]

[illegible] జనరల్ [illegible]

[illegible] ఇండియా [illegible] 1952-53.

[illegible]

గారడీ

కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఆహారధాన్య కంట్రోలు రద్దును ఏ రాష్ట్ర ప్రభుత్వమూ వ్యతిరేకించలేదు.
—(నేషనల్ హెరాల్డు సౌజన్యంతో)

గంటల పంచాంగం

నందన సం॥ కార్తిక శు॥ చతుర్దశి 1952 సం॥ నవంబరు 1 శనివారం చతుర్దశి ఉ 6-41 పూర్తి తె 4-43 అశ్వి 11-37 వర్జ్యం రా 7-51 ల 9-22 కు. బు॥ ప్రథమ నవంబరు 2 ఆదివారం ॥ ప్రథమ రా 8-8 ఛర రా 10-39 వర్జ్యం ప 8-50 ల 10-22 కు.

ఆంధ్రపత్రిక

ఒకరు లేయని యొనరించిన సరవడి
యప్రయోజకమగు తన మనంబున కగు దా
వారులకు వనిసేయుటకునికి వరాయణము
వరమధర్మవరమగు కెల్లన్-(మహాభారతము)

నందన సం॥ కార్తిక శు॥ త్రయోదశి

శనివారం

క్టా॥ పట్టాభి సూచనలు

ప్రాథమిక విద్యావ్యాప్తికి
భా. ప్రాథమిక విద్యా
ఫకు మధ్యప్రదేశ్ గవర్నరు
గా॥ పట్టాభి సీతారామయ్య
రు చేసిన సూచనలు
మ నించదగినవి.
ప్రాథమిక విద్యా సమస్యలు
నేకం. అందులో వానిని
గ్యాపించ చేయుటనేది అతి
ముఖ్యమైన విషయం. దీనిని
సాధించటానికి డా॥ పట్టాభిగారు
క పథకాన్ని సూచించారు.
దేశంలో ఆయా ప్రాంతాలలో
న్న గ్రామాలను కొన్నిటిని
లిపి ఒకవర్గంగాచేర్చి, మొత్తం
దేశాన్నంతా 10 వేల వర్గా
లుగా విభజించాలన్నారు. ఏ
క్కవర్గం ప్రాంతంకూడా 8
సంళ్ళ విస్తీర్ణానికి మించరా
న్నారు. వీటినే మళ్లా తాలూ
కాలుగాను, జిల్లాలుగాను విభ
జించాలన్నారు. ప్రాథమిక
వర్గాలు అన్ని విషయాలలోనూ
స్వయం పోషకంగానుండి అన్ని
గుపాయాలు కలిగి ఉండాలన
ం హర్షించదగినదేగాని, అది
సులభ సాధ్యంకాదు. వార్ధా
ప్రాథమిక విద్యకు మూలం
ని ఈవని నేర్చుకొనేటపుడు,
దనంతరం, దానిమీద ఆధార
డి స్వయం పోషకత్వానికి
దుత్నించటం ప్రాథమిక విద్యా
ప్రయోజనాన్ని మరింత చేయ
గలదు అవుతుంది. పట్టాభిగారి
ం ప్రాథమికవిద్య వ్యాప్తిని
ణానకు ఎక్కువగాతోడ్పడు
తుంది. వ్యాప్తి, స్వయం పోష
త్వం ఏకనమయంలోనే సాధిం
చవలె ననడం మించిన పనేమో
భావించవలసి వస్తుంది. ఈ
ళ్ళు, ణం ఫిర్కాభివృద్ధి పద్ధతు
గా విద్యావ్యాప్తికి వర్తించవ
స్తోంది

నిరక్షరాస్యత నిర్మూలనకు
విద్యార్థులు తోడ్పడేటట్లు
ర్చుంచ విధానం అమలు జర
పాలన్నది అవశ్యం ఆదరించ
వలసినది. ఈ సూచన అనేకుల
మోదాన్ని పొందింది. అయితే
దీనికికూడా కొన్ని అభ్యంత
రాలున్నాయి. విద్యార్థులు తమ
చదువు పూర్తయిన తరువాత
విద్యావ్యాప్తికి తప్పని సరిగా
కృషి చేయవలెనంటే వారికి
కొంత ముట్ట చెప్పవలసి యుం
టుంది. అలా కాకుండా గ్రామా
లలో పనిచేయాలన్నది చదు
వులో అంతర్భాగంగా చేస్తే
అది నేరు విషయం. నిర్బం
ధంగా అమలు చేయటంలో
ఉద్దేశం ఖర్చును లగ్గించుకోవా
లనేకదా!

దేశంలో భిన్న ప్రాంతీయ
భాషా సాహిత్యం ప్రక్క
ప్రాంతాలవారికి అగమ్యంగా
ఉన్నాయని, కాబట్టి ఒక రాష్ట్రం
వారు తమ పొరుగు రాష్ట్రం
సాహిత్యాన్ని ఇతరులకు అంద
చేయవచ్చునని అన్నారు. పాఠ
శాలలో ఇది నిర్బంధంగా
అమలు చేస్తేనేగాని సాధ్యం
కాదు. కొన్ని రాష్ట్రాలకు భిన్న
భాషా ప్రాంతాలు ఒకటికన్న
ఎక్కువగా యుంటాయి. అలాం
టపుడు ఏది అభ్యసించ దలచి
నదీ విద్యార్థికి పదలివేయాలిసి
వస్తుంది.

కొన్ని రాష్ట్రభాషలు దేవ
నాగరిలిపిని అవలంబిస్తే మంచి
దని ప్రధాని నెహ్రూ మొన్న
అన్నారు. పట్టాభిగారు కూడ
దీన్ని ఆమోదించారు. ద
క్షిణేతర ప్రాంత
భాషలలిపి చాలావరకు దేవ
నాగరి లిపిని పోలియుం
టాయి. దక్షిణ భారతంలో
కనుక దేవనాగరలిపిని అవలం
బిస్తే దేవనాగరలిపిని దేశమం
తా ఒకలిపిని అవలంబించినట్లే
అవుతుంది. దేశానికంతకు ఒక
జాతీయభాష ఏర్పడవలెనన్న
పుడుఒక లిపికికూడా ప్రయత్నిం
చుట మంచిది. దేనుక పండిత
నెహ్రూ రోమక్ లిపి అవలం
బిస్తే బాగుంటుందన్నారు.
ప్రాథమిక విద్యావిధానాన్ని
గురించి సమావేశమైన ప్రము
ఖులు, లిపి విషయాన్ని గురిం
చికూడా ఆలోచించవలసి
యుంటుంది,

భారత ఫిల్ము ల దిగుమతి నిషేధం

పాకిస్తాన్ నిర్ణయము

కరాచీ అక్టోబరు 29: ప. పాకిస్థాన్ లోనికి భారత ఫిల్ముల దిగుమతి నిషేధించ పాకిస్థాన్ ప్రభుత్వం నిశ్చయించిందని అధికార రీత్యా తెలుస్తున్నది. ఫిలిమ్ సలహా సంఘ సూచన ననుసరించి ఈ నిర్ణయం జరిగింది. దేశీయ ఫిల్ముల రక్షణ యిస్తే పాకిస్థాన్‌కు కావలసిన ఫిల్ములను దేశీయ పరిశ్రమ చాలత్వరలో ఉత్పత్తి చేయగలదని ఫిల్ము సలహా సంఘంవారు తెలిపారు. కనుక భారత ఫిల్ముల దిగుమతిని నిషేధించవచ్చునంది అని ఒక అధికారి అన్నాడు. ప్రస్తుతం తూ. పాకిస్థాన్‌లోనికి భారత ఫిల్ముల దిగుమతి అవుతూనే వుంటవి. ఉత్తరోత్తరా అక్కడ గూడా దిగుమతులను ఆపివేస్తారు. ఇండో-పాక్ వాణిజ్య ఒప్పందంలో ఫిల్ముల ను చేర్చలేదు ఈ కారణంచేత పాకిస్థాన్ డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శకులు అపరాధం చెల్లించి భారత ఫిల్ములను దిగుమతి చేసుకొంటున్నారు. ప. పాకిస్థాను సాలుకు 75 భారత ఫిల్ములను అనగా ప. పాకిస్థాన్‌కు కావలసిన వాటిలో 100కి 80 వంతులను భారతదేశం నుంచి దిగుమతి చేసుకొంటున్నదని ఫిల్ముపర్గాలవారు చెప్పారు. పాకిస్థాన్ ఫిల్ము పరిశ్రమ ప్రతి సంవత్సరము 80 నుంచి 90 వరకు ఫిల్ములను ఉత్పత్తి చేస్తున్నది.

కొబ్బరినూనె దిగుమతి

భారతప్రభుత్వ విధానం

ఎర్నాకుళం, అక్టోబరు 29: కొబ్బరి నూనె దిగుమతులను తగ్గించి, కొబ్బరి దిగుమతులను యథేచ్ఛగా అనుమతించటమే భారతప్రభుత్వ విధానమని వాణిజ్య పరిశ్రమలమంత్రి టి. టి. కృష్ణమాచారి గారు నేడిక్కడ ప్రకటించారు.

లీడిపప్పు పరిశ్రమనుగురించి మాట్లాడుతూ, నిజంగా పప్పుబలిచి కాగు చేయించేదారికి ఎక్కువ లైసెన్సు మీద్వాచేటట్లు చూస్తామని ఆయన హామీయిచ్చారు. విదేశీ రబ్బరుధర దేశీయ రబ్బరుకన్నా పౌనుకు 4 అణాలు తక్కువగా ఉన్నందువల్ల విదేశీరబ్బరుకు మీద లెవీ వసూలుచేసి ధరనుసమానం చేయదలచినట్లు ఆయన తెలియజేశారు. ఈ లెవీఆదాయం చిన్నఉత్పత్తిదార్లకు సహాయం చేయబడుతుందని వివరించారు.

ఆస్ట్రియా సమస్య

వియెన్నా, అక్టోబరు 29: ఆస్ట్రియా సమస్యకు సాధ్యమైనంత త్వరలో పరిష్కరించవలసిందిగా సమితికి విజ్ఞప్తి చేస్తూనూ, ఈ సమస్యమీద ప్రపంచ దృష్టిని లగ్నం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను అభినందిస్తూనూ, ఆస్ట్రియా శాసన సభ నిన్ననొక తీర్మానం చేసింది.

ఫార్వర్డు బ్లాక్‌కు పొత్తు కుదరదు

పాట్నా, అక్టోబరు 29: ప్రజాసోషలిస్టుపార్టీలో అలిండియా ఫార్వర్డు బ్లాక్ విలీనమయే అవకాశం లేదనీ, ఈ విషయమై యు. ప్రజాసోషలిస్టుపార్టీ అధ్యక్షుడు జి. జి. కృపలాని వారాయణస్వామిగారు ప్రయత్నం చేశారు పున్నా ఫార్వర్డు బ్లాక్ వారి ఆశయాలకు భిన్నమైనవనీ, ఫార్వర్డు బ్లాక్ వారి భిన్న భిన్న ధోరణులు ఒకటిగా కలవలేవనీ కృపలాని గారు తెలుపుతూ పార్టీ విడిచి వెళ్లారు.

"గ్రామప్రాంతాలను పునర్వ్యవస్థీకరించాలి"

అఖిలభారత ప్రాతిపదిక విద్యామహాసభలో డా॥ పట్టాభిగారి హెచ్చరిక

నాగపూర్, అక్టోబరు 30: మధ్యప్రదేశ్ గవర్నరు డా॥ పట్టాభిసీతారామయ్యగారు ఈవేళ సేవాగ్రాంలో అఖిలభారత ప్రాతిపదిక విద్యామహాసభలో ఉపన్యసిస్తూ, విద్య అనేది ప్రభుత్వంలోని ఇతర డిపార్టుమెంటుల వంటిది కాదని, మనుష్యునియొక్క నైతికసత్తాను, శక్తిని పెంపొందించడం పేరే విద్యాబోధన అనీ అన్నారు.

"మన జీవితాలకూ విద్యావిధానానికి సన్నిహితమైన సంబంధం వుండవలసి వుందని పేర్కొనవలసిన అవసరం లేదు. మన జీవితం యొక్క ఆశయాలేమిటో పునర్వచించుకొని, వాటిని సాధించడానికి అనువుగా విద్యావిధానాన్ని సంతరించుకోవాలి.

మహాసభను ప్రారంభిస్తూ డా॥ పట్టాభిగారు, ఇండియాలో మొదట విద్యావిధానం ఏ విధంగా ఉండేదీ, అది ఇటీవల ఎలా మార్పు పొందుతూ వచ్చిందీ వివరించి, ప్రాతిపదిక విద్యావిధానానికి పాటిపోయిన విధానం మరొకటి లేదని ప్రశంసించారు. గ్రామాల శ్రేయస్సును సాధించాలంటే, గ్రామ ప్రాంతాలను ఈ క్రింది రీతిగా వ్యవస్థీకరించవలసి వుంటుందని ఆయన ఒక పథకం సూచించారు. ఆ పథకం యొక్క దృష్టిగా, గ్రామ ప్రాంతాలను వృత్తాకారంగల మండలాలక్రింద విభజించాలి. ఈ మండలాలకు ఒక్కొక్క దానికి 8 మైళ్ళకు మించి వ్యాసం వుండకూడదు. యావత్తు దేశాన్ని ఈ విధంగా విభజించే టట్టయితే, మొత్తం 10,000 మండలాలు తయారు అవుతాయి. ఇట్టి కొన్ని మండలాలను కలిపి తాలూకాలుగాను కొన్ని తాలూకాలను కలిపి జిల్లాలుగాను వర్గీకరించ వచ్చును. ఈ విధంగా నిర్మించే ప్రతి మండలానికీ కొన్ని కనీస జీవిత సౌకర్యాలు ఒన గూడేటట్టు చూడాలి.

దేశంలో నిరక్షరాస్యతను నిర్మూలించే బాధ్యత విద్యార్థులమీద పెట్టాలనీ, ప్రతి విద్యార్థీ ఏడాదికి విధిగా ఇన్ని రోజులపాటు నిరక్షరాస్యులకు విద్యాబోధన చేయాలంటూ నియమం పెట్టాలనీ ఆయన సూచించారు. విద్యార్థులయొక్క సర్వమైన శారీరక మానసికశక్తులను జాగరితం చేయటమే ప్రాతిపదిక విద్యావిధానం యొక్క ఉద్దేశ్యం. గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలనీ, అన్నిరాష్ట్రాల ప్రజలు వేర్వేరులిపులకు బదులు దేవనాగరలిపి నే వాడాలని పండిట్ నెహ్రూ చేసిన సూచనతో తాము ఏకీభవిస్తున్నామనీ పట్టాభిగారు అన్నారు. సంస్కృతానికి పాఠ్యక్రమంలో ఇతోధిక ప్రాధాన్యం యివ్వాలని గూడా ఆయన హెచ్చరించారు.

డా॥ జకర్ హుస్సేన్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, ప్రాతిపదిక విద్యావిధానాన్ని సమగ్రంగా అవగాహన చేసుకొనిగాని కార్యకర్తలు స్కూళ్ళు స్థాపించగూడదనీ, సేవాగ్రాం గ్రామ విశ్వవిద్యాలయం దేశంలోని ఇతర విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నామనీ అన్నారు.

పబ్లిక్స్ కమిటీవారు నిన్న సమావేశమై కమ్యూనిటీ ప్రాజెక్టులనుగురించి చర్చించారు. ఈ ప్రాజెక్టులలో భాగీకి స్థానం లేకపోటమేగాదు, గ్రామ ఉద్యోగానికికూడా తగినంత ప్రాధాన్యం ఇవ్వబడలేదనీ, ప్రస్తుతం ఈ ప్రాజెక్టుల నిర్వహణంతా ఒక విదేశీసహాయం మీద ఆధారపడివుందనీ కమిటీ సభ్యులు పలువురు ఆక్షేపించినట్లు తెలుస్తున్నది. కొన్ని కేంద్రాలను తమకు అప్పగింతచేస్తే, ప్రాతిపదికవిద్యా బోధనను ఆ కేంద్రాలలో స్వతంత్రంగా నిర్వహించడానికి తాము సిద్ధంగావున్నట్లు కమిటీ వ్యక్తం చేసింది.

వచ్చే 9 వ తేదీతో ప్లానింగు కమీషన్ చర్చలు సమాప్తి

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 29: పంచవర్ష ప్రణాళిక ముసాయిదాను గురించి ప్లానింగు కమీషన్ జరుపుతున్న చర్చలు చివరి ఘట్టంలోకి వచ్చాయి.

కమీషన్ నవంబరు 3, 4 వ తేదీలలో కేంద్ర మంత్రివర్గంతో సంప్రతింపులు జరుపుతుంది. నవంబరు 6 వ తేదీన మహిళా ప్రతినిధులతోను, 7 వ తేదీన రాష్ట్ర డెవలప్మెంటు కమీషనర్లతోను కమీషన్ మంతనాలు సాగిస్తున్నది.

జాతీయ అభివృద్ధి మండలి (నేషనల్ డెవలప్మెంటు కౌన్సిల్) నవంబరు 8, 9 వ తేదీలలో సమావేశం అవుతుంది. దరిమిలాగాను కమీషన్ పంచవర్ష ప్రణాళిక తుది ముసాయిదా రచనకు ఉపక్రమిస్తుంది.

మహిళా ప్రతినిధులతో సంభాషణ యోగక్షేమాలకు సంబంధించిన విషయాలు, విద్య, ఆరోగ్య, సామాజిక భద్రత, పంచాయతీ [illegible] స్వచ్ఛందసేవలు నిరక్షరాస్యులకు వ్రాత నేర్పడం కార్యదర్శి [illegible]

భారత ప్రభుత్వ నూతన ఆహార విధానం

యు. పి. వైఖరి

లక్నో, అక్టోబరు 29: భారత ప్రభుత్వ నూతన ఆహారవిధానం విషయమై ఉత్తరప్రదేశ్ తన వైఖరిని మీటింగులో నిర్ధారణగా తేల్చి చెప్పలేదనీ ఈ విషయమై లక్నో, ఢిల్లీ, బొంబాయిలమధ్య ప్రస్తుతం టెలిఫోన్ ద్వారా సంభాషణలు జరుగుతున్నాయనీ తెలుస్తున్నది.

ఈ విషయాన్ని గురించి అక్టోబరు 31 వ తేదీన అధికారరీత్యా ప్రకటన వెలువడవచ్చునని వినబడుతోంది.

నెహ్రూ నజీముద్దీన్‌లు సమావేశంకావాలి

సింధుప్రముఖునిసూచన

కరాచీ, అక్టోబర్ 29: నెహ్రూ, నజీముద్దీన్‌లు కలుసుకుని ఇండియా పాకిస్థాన్‌లకుగల వివాదాంశాలన్నిటినీ పరిష్కరించ ప్రయత్నించాలని సింధు రాజకీయ ప్రముఖుడు జి. ఎం. సయ్యద్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఈయన ఇటీవల పెకింగ్ శాంతి సమావేశంనుంచి తిరిగివస్తూ ఇండియాలో పర్యటన చేశారు. ఎవరో కొద్దిమంది తుంటరులుతప్ప ఇండియాలో మిగిలినవారంతా పాకిస్థాన్‌తో సరోద్యగాఉండాలనే నెహ్రూ వాదాన్ని బలపరుస్తున్నట్లు తాను తెలుసుకున్నానని ఆయన అన్నారు.

శాంతివాదిఅయిన ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్‌ను విడుదలచేసి, ఈ సంప్రదింపుల్లో ఆయన సహాయం తీసుకోడం అవసరమని ఆయన సూచించారు.

బియ్యానికై హైద్రాబాదు అభ్యర్థన

ఎంతైనా పంపడానికి కేంద్రంసంసిద్ధత

నిజాంరాజ్యం, అక్టోబరు 29: 1953 సంవత్సరానికి 40 వేలటన్నుల బియ్యంకోసం హైదరాబాదు ప్రభుత్వం కేంద్రప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి చెన్నారెడ్డిగారు వెల్లడిచేశారు. ఎంతకావలిసే అంతపంపడానికి కేంద్రమయితే సంసిద్ధతనుమాపిందిగాని, దిగుమతిచేసుకోవలసిన బియ్యం ఖరీదు ఎక్కువపడుతుందిగాబట్టి కేంద్రంనుంచి తెప్పించుకొనే బియ్యం వీలైనంతతక్కువగా తెప్పించుకోవలసినట్లు ఆయన చెప్పారు.

1953 సంవత్సరానికి సంస్థానం మొత్తానికి ఎంత బియ్యం కావలసి వస్తుందని అడగగా, డిసెంబరు తర్వాత, ధాన్యసేకరణఅంతా పూర్తి అయినపిమ్మటగాని ఆ విషయం ఇదమిత్థంగా తెలియదని రెడ్డిగారన్నారు.

బియ్యంకంట్రోలు రద్దుచేసే అవకాశాలేమైనా ఉన్నాయాఅని అడగగా, ఆ విషయం కిద్వాయిగారి ఆలోచనలో ఉన్నదనీ, అందును గురించి నిర్ణయానికిరావడానికి ఇంకా కొంతకాలంపడుతుందనీ, రద్దు చేసే అవకాశాలు లేకపోలేదనీ ఆయన చెప్పారు.

నెల్లూరు జిల్లాలో పంటల పరిస్థితి

శ్రీ శంకరరెడ్డిగారి ప్రకటన

మదరాసు, అక్టోబరు 31: నెల్లూరుజిల్లాలో పెన్నడెల్టా క్రింద తప్ప మిగిలిన చోట్ల వరిపంట దెబ్బతిన్నదనీ చూడిపోతున్న పైరును పశువులకు మేపుతున్నారనీ కృష్ణా గోదావరి డెల్టాలలో పంటల పరిస్థితి బాగా నేవుందనీ స్థానిక పాలనమంత్రి శ్రీ శంకరరెడ్డి పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

నెల్లూరు జిల్లాలో కొన్ని చోట్ల భూములను దుక్కి చేసి మెట్టపైర్లను వేయుటకు వర్షం కోసం ఎదురు చూస్తున్నారని కూడ మంత్రిగారన్నారు.

హిందీ ప్రచారక పరీక్షలు

విజయవాడ, అక్టోబరు 29: నవంబరు 22 వ తేదీనుండి జరుగనున్న హిందీ ప్రచారక పరీక్షకు దరఖాస్తులు ఫీజుతో సహా నవంబరు 5 వ తేదీలోగా "దక్షిణభారత హిందీ ప్రచారసభ, మద్రాసు 17"కు చేరవలసి వుకొన వలయును. పరీక్షా ఫీజు కాకినాడ, పొదూరాబాదు, తాయని కాగజనగరు [illegible] ఆంధ్రరాష్ట్రగారు తెలుపుతారు.

కొరియాసమస్య పరిష్కారానికి తత్సంబంధ దేశాలతో కమిషన్

స్థాపించాలని రాజకీయసంఘంలో విషిన్‌స్కీ ప్రతిపాదన

న్యూయార్క్, అక్టోబర్ 29: కొరియాసమస్యను శాంతియుతంగా పరిష్కరించే విషయమై పరిశీలించే నిమిత్తం ఐక్యరాజ్యసమితి ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించాలని సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీ నేడు సమితి రాజకీయసంఘంలో ప్రతిపాదించారు. కొరియా వివాదంలో ప్రత్యేకసంబంధం గల దేశాలన్నిటికీ ఆకమిషన్‌లో స్థానం ఉండాలనీ, కొరియా యుద్ధంలో పాల్గొనని ఇతరదేశాలు కొన్ని కూడా అందులో ఉండాలనీ ఆయన ప్రతిపాదించాడు.

కిందటివారం అమెరికన్ విదేశాంగ మంత్రి ఎచిసన్ చేసిన ప్రసంగానికి జవాబిస్తూ ఆయన ఈసూచన చేశారు.

ఆయన ప్రతిపాదించిన తీర్మానంలో ఈకింది అంశాలున్నవి.

1 కొరియా కమిషన్ నివేదికను పరిశీలించిన మీదట. ఆసమస్యను శాంతియుతంగా పరిష్కరించే నిమిత్తం ఒక ప్రత్యేక కమిషన్‌ను నియమించటం అవసరమని సర్వసభ్యసభ ఇందునూలంగా భావిస్తున్నది, ఆకమిషన్‌లో కొరియావివాదంలో ప్రత్యేకసంబంధంగల దేశాలన్నిటికీ స్థానంఉండాలి. యుద్ధంలో పాల్గొనని ఇతరదేశాలు కొన్నికూడా ఉండాలి.

(2) కొరియా ఐక్యతను సాధించటమన్న అంశాన్ని దృష్టిలో పెట్టుకుని, సమస్యను పరిష్కరించటానికి ఈ కమిషన్ వెంటనే తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించటం అవసరమని భావిస్తున్నది.

(3) ఈ కమిషన్ ఆధ్వర్యాన కొరియనే (ఉత్తర, దక్షిణ ప్రాంతాలవాళ్లు) తమలోతాము సంప్రదించుకుని ఐక్యతను సాధించాలని సర్వసభ్య సభ భావిస్తున్నది.

8½ గంటలసేపు ఉపన్యసించిన మీదట, ప్రతిపాదన రాబోతున్నదని ఎవ్వరూ అనుకోని సమయంలో విషిన్‌స్కీ దీనిని ప్రతిపాదించారు.

తన ప్రసంగంలో ఆయన ఎచిసన్ వాదాన్ని సత్యవచనానుతంగా ఉన్నదని విమర్శించారు. దక్షిణ కొరియాను జయించటానికి ఉత్తర కొరియన్లు వేసుకున్న ఒకపథకం మిత్రసేనలకు దొరికిందని ఎచిసన్ చెప్పినదానిమీద వ్యాఖ్యానిస్తూ, "ఈ కథ మా చెవినబడటం ఇదేమొదటి సారి" అని ఆయన అన్నారు.

కమ్యూనిస్టు పరతులమీద యుద్ధవిరమణ, రిఅగ్రరాజ్యాలశాంతి ఒప్పందం, అణ్వస్త్రాల నిషేధం, ప్రపంచదేశాల సాయుధ బలాల్లో మూడోవంతు తగ్గింపు మొదలైన సూచనలను ప్రతిపాదించిన పోలెండ్ తీర్మానాన్ని ఆయన ప్రశంసించారు.

"యుద్ధఖైదీల పరటాసమస్యే ఒప్పందానికి ప్రధాన ఆటంకంగా ఉన్నది. దీనిమీద ఉత్తరకొరియన్లూ, చైనీయులు చేసిన ప్రతిపాదన సక్రమంగా ఉన్నదని సహేతుకంగా పరిశీలిస్తే స్పష్టపడుతుంది. అందువల్ల అక్కడికి ప్రతిపాదనను సమితి నిరాకరించాలి" అని ఆయన వివరించారు.

అమెరికా, రష్యా ముఖ్య సంప్రదింపులు

న్యూయార్క్, అక్టోబరు 29: అమెరికా అధ్యక్షుఎన్నికలు అయిన తరవాత సోవియట్ ప్రతినిధివర్గం కొరియా సమస్యమీద అమెరికాతో ముఖాముఖి సంప్రదింపులు జరపటానికి అంగీకరించవచ్చునని ఆసియా దేశాల ప్రతినిధివర్గాలు నేడిక్కడ సూచించాయి. సోవియట్ విదేశాంగమంత్రి విషిన్‌స్కీ సోమవారంరాత్రి ఆసియా దేశ ప్రతినిధులకు చేసినవిందులో వీరికి అభిప్రాయం కలిగింది.

ఇప్పుడు అమెరికా ఐక్యరాజ్యసమితిలో ఒంటరికత్తె అయిపోయిందనీ, కొరియాలో సమితికి అమెరికా ప్రతిపాదించే విధానాన్ని ఆదేశం ఒక్కటే ప్రతిపాదిస్తున్నదనీ, దానిని ఇతరదేశాలు సమర్థించటంలేదనీ విషిన్‌స్కీ ఆ విందులో చెప్పినట్లు ఒక ఆసియాప్రతినిధి సూచించారు.

రెవరెండ్ స్కాట్‌కు అమెరికాలో ప్రయాణ నిర్బంధం

న్యూయార్క్, అక్టోబర్ 29 సమితిలో నైరృతి ఆఫ్రికా ఆదివాసి తరపున సాక్ష్యం ఇవ్వటానికి వచ్చిన రెవరెండ్ మైకేల్ స్కాట్, ఇక్కడికి 200 మైళ్లదూరంలో ఉన్న సైరక్యూజ్ అనేచోట ఒక స్త్రీ సమావేశంలో ఉపన్యసించటానికి అనుమతి కోరగా అమెరికా ప్రభుత్వం నేడు అనుమతి నివ్వలేదు.

భూదాన యజ్ఞంపట్ల రైతు కార్మికపక్షం వైఖరి

పూనా, అక్టోబరు 28: రైతుకార్మికపక్షం తాలూకు మహారాష్ట్రశాఖ నిన్న యిక్కడ సమావేశమై ఆచార్య వినోబా భావే గారి భూదానయజ్ఞాన్ని విమర్శిస్తూ ఒక తీర్మానంచేసింది. ఈ భూదానోద్యమంవల్ల రైతుల ఐకమత్యం విచ్ఛిన్నమై పోవడమేతప్ప, [illegible] జరగదనిన్నీ [illegible] ఆ ఉద్యమాన్ని ఏవిధంగాను [illegible] వారా తీర్మానంలో

తిరువాంకూరు లిపి కొచ్చిప్రభుత్వంపై విశ్వాసరాహిత్య తీర్మానం ఓటమి

త్రివేండ్రం, అక్టోబరు 30: ఒక రోజుఅంతా తీవ్రమైన చర్చలు ప్రతిచర్చలు జరుగుట, తిరువాంకూర్ కొచ్చిన్ ప్రభుత్వంమీద ప్రతిపక్షం తెచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఆరాష్ట్రం శాసనసభ 15 ఓట్ల తేడాతో ఓడించింది.

తీర్మానానికి వ్యతిరేకంగా 61 వచ్చాయి. అనుకూలంగా 46 వచ్చాయి. 46 మంది కాంగ్రెస్ సభ్యులు, 7 గురు స్వతంత్రులు తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. ప్రతిపక్షంవారు 31 మంది, ప్రజాసోషలిస్టులు 10 మంది, 5 గురు స్వతంత్రులు అనుకూలంగా ఓటు చేశారు. ఒక ప్రజాసోషలిస్టు సభ్యుడు ఖైదులో వున్నాడు. ఒక సభ్యుడు పోను తీక్కిన 107 మంది శాసనసభకు హాజరైనారు. శాసనసభ బలం 109.

ప్రతిపక్షంవారు శ్రీ. వి. థామస్ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. ఇంతకన్నా చెప్పేప్రభుత్వం ఎప్పుడూ లేదు. ఇకముందుండదు అంటూ ఆయన తన ఉపన్యాసాన్ని సాగించారు. ఆయన ఈ కాలమీద ప్రభుత్వాన్ని విమర్శించారు. (1) ప్రజలపట్ల తన కర్తవ్యాన్ని ప్రభుత్వం నెరవేర్చలేకపోయింది. (2) స్వాతంత్ర్య యోధులను ఖైదు చేస్తున్నది. (3) భూస్వామ్యాన్ని రద్దు చేయడానికి జంకుతోంది. (4) ప్రభుత్వోద్యోగుల కష్టాలను పరిహరించలేకపోతున్నది. (5) కేంద్రంలో హైకోర్టు పెట్టించలేకపోయింది. (6) అవినీతికి పాల్పడింది. బంధువులకు ఉద్యోగాలిచ్చింది. ఐక్యకేరళ ఉద్యమాన్ని, ఐక్యతా ఉద్యమాన్ని కూలద్రోస్తున్నది.

శ్రీ పానంపిల్లి విందమీనన్ ప్రభుత్వంకరపున ఈ ఆరోపణలకు సమాధానం ఇస్తూ, ఈ ఆరోపణలన్నీ ఒక్కన్నకల ప్రణాళికలాగా వున్నాయి. ఇవి, శాసనసభను ఇట్టి అర్థంలేని ఆరోపణలు ఆధారంగా బహిష్కరంగనభేల్ మార్చాలని ప్రతిపక్షం చూస్తున్నదని అన్నారు. రాష్ట్రంలో కష్టాలున్నాయి. లేదని ఎవరూ అనడంలేదు. అయితే కష్టాలు లేకుండా ఏ ప్రభుత్వం అయినా వుంటుందా అన్నదే ప్రశ్న. అదీకాక, రాష్ట్రం సమస్యలను అన్నింటిని పరిష్కరించడానికి తన ప్రయత్నం జరుగుతూ నేవుంది. అవినీతినిగురించిన ఆరోపణలను తీసుకుందాం. ఇదిగో ఇచ్చట అవినీతి, [illegible] విధంగా జరిగింది అని ఆరోపించడం తేలిక. అవినీతి, అవినీతిఅనేదేమీ లేకుండా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి వేస్తున్న ఎత్తుగా కాక, మరోవిధంగా ఇది కన్పించదు. ఇది పక్షపాతీ ప్రచారంగా వుంది. సాక్ష్యం చూపించకుండా, ఆరోపణ చేయడంకన్నా అనీతి ఇంకోటి లేదు. రాష్ట్రంలో అరాచకాన్ని తీసుకురావడంకోసం ఈ ఉద్యమం చేయబడుతున్నది. అని ఆయన అన్నారు.

కోయంబత్తూరు మిల్లు కార్మికుల తగాదా

రాజీప్రయత్నం వైఫల్యం

మదరాసు, అక్టోబరు 30: కోయంబత్తూరుజిల్లా మిల్లు యజమానులకు, కార్మికులకు మధ్య ఏర్పడిన పరస్పర వివాదమును పరిష్కరించుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీనామా ప్రయత్నం విఫలమైంది.

ఇవ్వాళే సుధాగ్నం పెక్రటేరియట్ వద్ద మరల ఉభయపక్షాలమధ్య సంప్రదింపులు ప్రారంభమై సాయంత్రం 6 గంటలవరకు జరిగాయి. మిల్లు యజమానుల ప్రతినిధులు, కార్మికుల ప్రతినిధులేగాక యూనియన్ కార్మిక మంత్రి, రాష్ట్ర కార్మికమంత్రి లేబరు కమిషనర్ చర్చలలో పాల్గొన్నారు.

వివాదాంశములను సాధ్యమైనంతవరకు తగ్గించేందుకు విడివిడిగా యజమానులు ప్రతినిధులతో, కార్మిక పక్షంతో సంప్రదింపులు జరిగినా రాజీ కుదరలేదు. సమావేశం రాష్ట్ర కార్మికమంత్రి డా॥ కృష్ణారావుగారు రాజీనామా చేయడం విఫలమైందని పత్రికా ప్రతినిధులతో చెప్పారు.

స్టేజ్ కాంట్రాక్టేజ్ బిల్లు

మదరాసు, అక్టోబరు 30: సెలెక్టు కమిటీవారు మార్చివరీతిన స్టేజ్ కాంట్రాక్టేజ్ బిల్లును ఈశాసన సభ్యులు సమావేశంలో పరిశీలన నిమిత్తం డా॥ యం. కృష్ణారావుగారు మరల ప్రవేశపెడతారు. ఈ బిల్లువలన, పెట్రోలు పన్ను పెంపకంవలన రుకోటి లక్షలు ఆదాయం రాదలదని అంచనా వేయబడింది. సెలెక్టుకమిటీ మార్చివరీతిన బిల్లు ఇటీవల గెజెట్‌లో ప్రకటించబడిన సంగతి పాఠకులకు విదితమే. ఒరిజినల్ బిల్లులో కొన్ని మార్పుల చేయగా పందర్భమున సెలెక్టు కమిటీ అధికారము శంకించబడినందున బిల్లును మరల అసెంబ్లీలో ప్రతిపాదించుటకు ప్రభుత్వం నిశ్చయించిందని బిల్లు ఉద్దేశ్యములలో ఉదహరించారు.

గుడివాడ, అక్టోబరు 30: [illegible] ఒక పోలీసు కాన్‌స్టేబిల్ త్రాగి [illegible] నేరమునకు అరెస్టుచేసి

పాకిస్తాన్ ఫిల్ముల దిగుమతులను నిషేధించాలి

కేంద్రప్రభుత్వానికి భారతీయ చలనచిత్ర నిర్మాతలసంఘం విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 30: పశ్చిమ పాకిస్తాన్‌లోకి భారతీయ ఫిల్ములను దిగుమతి చేయరాదంటూ పాకిస్తాన్ ప్రభుత్వం ఇటీవల విధించిన నిషేధాజ్ఞకు ప్రతిక్రియగ భారతప్రభుత్వం ఇండియాలోకి పాకిస్తాన్ ఫిల్ముల దిగుమతిని తక్షణమే నిషేధించాలని భారతీయ చలనచిత్ర నిర్మాతల సంఘ కార్యవర్గం యీవేళ ఒక తీర్మానం చేసింది. ఈ తీర్మానం తంతివార్తా వాణిజ్యశాఖా మంత్రికి నివేదించబడింది. కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డువారు పాకిస్తాన్ ఫిల్ములను సర్టిఫికేట్ చేయడంకూడా తక్షణమే మానుకోవాలని వారా తీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

వాణిజ్యశాఖా మంత్రితో స్వయంగా యీ విషయాన్నిగురించి చర్చించే నిమిత

ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు : మద్రాసు.

లోకల్ ఆఫీసులు :

ఎస్ప్లనేడ్, సౌకార్ పేట హ్యారిస్, ట్రిప్లికేన్, మౌంట్ రోడ్డు, యస్పేట. మైలాపూరు, త్యాగరాయనగర్, పురసవాకం, పెరియమెట్టు, యపురం, తాంబరం (Sub-urban) దక్షిణ రాష్ట్రములోని అన్ని ముఖ్య ప్రదేశములందును, బొంబాయిను, బ్రాంచీలు, సబ్ ఆఫీసులు గలవు.

మూలధనము

ఎత్తివేసినది రు. 72,00,000
పిల్లించినది రు. 55,40,000
నిధులు ఫండు రు. 62,00,000

అన్ని విధములైన బ్యాంకింగ్ వ్యాపారం చేయబడును.

ఎన్. గోపాల అయ్యర్,
కార్యదర్శి.

జై హింద్ క్రాస్‌వర్డ్సు

నం 2, ఇగ్మోర్ వీధి,
మద్రాసు-2.

పోటీ సరియైన జవాబు.

221111122

కొరంటు ఎలెక్ట్రిసిటి [illegible] మెంటు

తున్నారు ఎలెక్ట్రిసిటి సిస్టమ్ [illegible] ఫర్నిచర్యలర్,

ప్రస్తుతం బిడ్జి పవర్ స్టేషన్ ఉన్న వారి హౌస్" కట్టుటకు

రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు 12, బేసిన్ బిడ్జి

వారు దగ్గరున్న యం. ఇ. ఎస్.

[illegible] ఘనతతో సూపరిం టెండెంటు (జనరేషన్) మద్రాసు

[illegible] సిస్టమ్‌వారిచే నీలు వేసిన

[illegible] కంగీకరింపబడును. సదరు

[illegible] పై "బేసిన్ బ్రిడ్జి పవర్ స్టేషన్ కట్టుటకు"

[illegible] టెండరు పేరు కూడా

[illegible] తెలుపవలెను.

[illegible] టెండరు డిపార్టుమెంటు వారి

[illegible] లోనే ఉండవలెను. సదరు

[illegible]ము, టెండరు నోటీసు- స్పెసిఫి

[illegible]లోను, డ్రాయింగ్సు వగైరా

[illegible] టెండరు నోటీసు- ఒకటికి

[illegible]/-లున్నూ, సేల్సు టాక్సున్నూ

[illegible]చి, దరఖాస్తు చేసి సూపరిం టెం

[illegible] ఇంజనీరు జనరేషన్, మద్రాసు

[illegible]ట్రిసిటి సిస్టమ్ పవర్ స్టేషన్,

[illegible] బ్రిడ్జి, మద్రాసు-12, వారి

[illegible]సునుండి ఉదయము 11 నుండి

[illegible]మ్యాహ్నము 8 గంటలవరకు ఆఫీసు

[illegible] చేయు దినములలో పొందవచ్చును.

[illegible] టెండరు నోటీసు, పరిమాణముల

[illegible] మాత్రము గల సెట్టు కావలసిన

[illegible] 1/-న్నీ, సేల్సు టాక్సున్నూ

[illegible]ంచి పొందవచ్చును.

[illegible]రణము చొ ప్రకటనే ఒకటినిగాని

[illegible] టెండర్లనుగాని నిరాకరించు

[illegible]పూపరింటెండింగ్ ఇంజనీరు

[illegible]) మద్రాసు ఎలెక్ట్రిసిటి

ఇం[illegible]రరకు తత్యయున్నారు.

[illegible] ఆర్ ఎన్. రావు,

[illegible]భరిం టెండింగు ఇంజనీరు,

[illegible] (జనరేషన్)

[illegible]మద్రాసు ఎలెక్ట్రిసిటి సిస్టమ్,

ఇ యస్. పవర్ స్టేషన్,

బేసిన్ బ్రిడ్జి, మద్రాసు-12.

[illegible]డరు నోటీసు

[illegible]సు కార్పొరేషన్

[illegible]ంతోపు, కేవ పిల్లి పార్కు

[illegible]కార్పొరేషన్ బాలురపాఠ

[illegible]ధనముగా క్లాసు రూములను

[illegible]కట్టుటకు నిర్ణయించిన ఫారములో,

నీలు వేసిన టెండర్లు, మద్రాసు

కార్పొరేషన్ కమిషనరు గారు

10—11—1952 తేది మధ్యాహ్నము

3 గంటలవరకు అంగీకరింతురు. ప్రతి

టెండరు వెంట కార్పొరేషన్ ఖజా

నాలో బయానా క్రింది రు. 250/-లు

చెల్లించిన రశీదు ఒకటి పంపవలెను.

సెట్టు ఒకటికి రు. 5/-లు రొక్కం

చెల్లించి, ఫారమ్సు వరములు గల

స్పెసిఫికేషనులు, టెండరు డాకు

మెంట్లు కాపీలు రిస్పాన్ బిల్డింగ్సులో

ఇంజనీరుగారి ఆఫీసునుండి పొంద

[illegible]

[illegible]ఫ్ బిల్డింగ్సు, 9-10 1952 } సి. నరసింహం,
కమిషనరు.

ప్రకటన

[illegible]ము కాంగ్రెసు కమిటీలో ఒక

[illegible]షం పెదాలు చేసికొని నేను

52 53 అభివృద్ధి, ఉద్దేశ, స్వదేశ,

[illegible] ప్రదర్శనమును యేర్పాటుచేసి

[illegible]వం చుచున్నాను ఈ ప్రదర్శనము

[illegible]లో ఏమి నాడు కాంగ్రెసుకు

[illegible]రీర్యు గాని, అర్థి రీత్యా గాని యిట్టి

[illegible]తలు లేవు

[illegible] యు. గాదుభద్రన్,

[illegible] ఏ, బి యల్.,

[illegible]గ్రెస్ ఫ్రంట్సు, మద్రాసు-6.

దేశంలో క్రమశః కంట్రోళ్ల సడలింపు

ఆహారధాన్యాల విషయంలోనూ అంతేనని నెహ్రూ ఉపన్యాసం

సేగర్, అక్టోబరు 28: బ్లాక్ మార్కెటీర్లు, ఆత్మలాభార్థులు అయినవారి దోపిడీకి దారిని కల్పించనంతమేరకు కంట్రోళ్లను భారతప్రభుత్వం సడలిస్తుందని ప్రధాని పండిత నెహ్రూ నేడిచ్చట లక్షమంది మహాజనం హాజరైన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అన్నారు.

ఈ ఉపన్యాసంలో భారత ప్రధాని ఆహార ధాన్యాల విషయంలో కంట్రోళ్లు ఎంతవరకు రద్దుచేయబడతాయో వివరించారు. ఈ రద్దు పద్ధతిని ఆయన సుఖ్లపు స్వారీతో పోల్చారు. సుఖ్లం కళ్లాలను బిగించి, ఎంతవరకు సడలించమో, ఎంతవరకు సడలించరాదో, తెలిసిన కొద్దీ వ్యవహారంగా ఈ కార్యక్రమం సాగుతుంది. సుఖ్లం దారి తప్పుతున్నప్పుడు కళ్లాలు లాగడం లేనప్పుడు హాయిగా పోనీయడం ఈ విధంగా ఇవి సాగుతాయి. ప్రభుత్వం దేశం ఆర్థికతను గట్టి అదుపులో వుంచి, అందులో గందరగోళానికి తావులేకుండా చూస్తుంది అని ఆయన అన్నారు.

మతిపిచ్చి, వర్గపైత్యం ఇట్టివాటిల్లో పడి దేశం అభివృద్ధిని కుంఠితం చేయవద్దని ఆయన ప్రజలను హెచ్చరించారు. దేశంలో పైవిధ్యంలో ఎంతోవుంది. అయినా, ఈ పైవిధ్యంలో ఏకత్వం గూడా వున్నదన్న సంగతిని మనం విస్మరించరాదు. పైవిధ్యంలో ఏకత్వం ఇండియా యొక్క విశిష్టత్వం. దాన్ని మనం కాపాడుకోవాలి అని ఆయన ఈ జనానికి తెలియ జెప్పారు.

దేశంలో ఉత్పత్తిని పెంచవలసి వున్న అవసరాన్ని గూర్చి, అందు నిమిత్తం కష్టపడి పనిచేయవలసిన అవసరాన్ని గూర్చి హెచ్చరిస్తూ, కష్టపడి పనిచేయకుండా ఏ దేశమూ పైకి రాలేదు. అట్లాగే మనం గూడా కష్టపడితే మనం దేశం పైకివస్తుంది అని సువ్యక్తం చేసారు. కొడతనంవల్ల, నినాదాలరొదవల్ల దేశం అభివృద్ధి కాదు. కష్టపడి పనిచేస్తే అభివృద్ధి కాదుతుంది అన్నారు. దేశం అభివృద్ధికి ప్లానింగుకమిషన్‌వారు ఒక పంచవర్ష ప్రణాళికను సిద్ధంచేసారు. దాన్ని అమలు జరపడంలో ప్రజలు తోడ్పడి, అది జయప్రదం అయ్యేటట్లు చూడాలని నెహ్రూ కోరారు.

దేశంలో గ్రామపరిశ్రమలను రూపుమాటడానికి ప్రభుత్వం కృతనిశ్చయాన్ని వ్యక్తంచేస్తూ, ఇందుకు ప్రజలు ప్రభుత్వానికి ధనసహాయం, మాటసహాయం, పనిసహాయం చెయ్యాలని ఉద్బోధించారు. డబ్బు లేకపోతే ఏ పని జరుగదు. దీనికోసం విదేశాలమీద ఆధారపడటం మంచిదికాదు. అందువల్ల ప్రజలు పన్నులు ఎక్కువ కడితే, ప్రభుత్వానికి ఎక్కువ డబ్బు వస్తుంది. పన్నులు పెంచకుండా డబ్బు ఎక్కడనుంచి వస్తుంది. అని ఆయన ప్రశ్నించారు.

దేశంలో ప్రభుత్వం ఎప్పుడైనా సోషలిస్టు ఆర్థికధర్మాలనే అనుసరించవలసి వున్నదని, అయితే, అట్లా చెయడంలో తొందరపాటుకాక క్రమశః చెయ్యడం యోగ్యమని నెహ్రూ అన్నారు. ప్రభుత్వం దోపిడీ పద్ధతికి వీలు లేకట్టిన్నీ, వ్యక్తివికాసానికి ఉద్దీపనం కల్పించేటటువంటిన్నీ ఆర్థిక ధర్మాన్ని సెలకొల్పుతున్నదని ఆయన విశదంగా చెప్పారు.

సేగర్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం

నెహ్రూ ఈ రోజున ఇచ్చట ఒక విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం ఇవ్వడానికి, విశ్వవిద్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయడానికి వచ్చారు. వేదమంత్రోక్తంగా ఈ శంకుస్థాపన మహోత్సవం జరిగింది. స్నాతకోపన్యాసానికి ముందు ఈ సేగర్ విశ్వవిద్యాలయం వారు నెహ్రూకు డాక్టర్ ఆఫ్ లెటర్సు పట్టాన్ని ఇచ్చారు. స్నాతకోపన్యాసంలో నెహ్రూ ఇండియాలో విశ్వవిద్యాలయాల్లో తయారయ్యే విద్యార్థులు విజ్ఞానులు కావాలని, అట్లా వారివల్లనే దేశం ముందుకు పోతుందని చెప్పారు. భారతీయ సంస్కృతి ధాని ప్రాశస్త్యము వీటినిగూర్చి గూడా నెహ్రూ ఈ సందర్భములో కొంతి ప్రసంగం చేసారు. భూలోకానికి ఆహారపదార్థం ఏది పుచ్చుకున్నా, ఆమెకు ఇమడదు. వెంటనే జబ్బుపోతుంది. కొంతమంది వైద్యులు ఆమెను పరీక్షించిచూచారు గాని ఏమీ చెప్పలేకపోయినారట.

పార్టీ ప్రతిష్ఠలకు ప్రాకులాడక పరస్పరం సహకరించండి

విజయవాడ కౌన్సిలర్లకు చలపతిరావుగారి విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 28: "పురపాలక సంఘములలో సుపరిపాలన సాగించి, ప్రజాసేవ పట్టణసేవ చేయుసదుద్దేశ్యముతో యేర్పాటైన పార్టీల వారందరూ వారివారి పార్టీ ప్రతిష్ఠల కోసం ప్రాకులాడకుండా, ఒకరితో ఒకరు సహకరించే మార్గాలను అన్వేషించండి" అని విజయవాడ పురపాలక సంఘాధ్యక్షులు తెన్నేటి చలపతిరావుగారు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లకు విజ్ఞప్తి చేస్తున్నారు.

పురపాలక సంఘాధ్యక్షుని ఎన్నిక సందర్భంలో ప్రజలు జరుపుచున్న వదంతులను ఖండిస్తూ, తాము, కమ్యూనిస్టులతో మంతనాలు జరపలేదు. జరుపులేదు అనీ, స్వతంత్రులతో కలిసి, స్వతంత్ర పార్టీని నిర్మించుటకు ప్రయత్నము చేయలేదు. చేయుటలేదని, స్వతంత్రులే లేనపుడు, స్వతంత్రులతో రాయబారము జరుపుట ఎట్లు సాధ్యమో ప్రజలే ఊహించుకొనవలెనని" అన్నారు.

"అన్ని పార్టీలతో సహకరించి వారి సహకారం పొందడమేనా ఆశయమైన పుడు కాంగ్రెసు, కమ్యూనిస్టుపార్టీలపై దుష్ప్రచారము చేయుటంతో అవి చేకిగానా. అసలు, పురపాలక సంఘములో వ్యవహరించుటకు రాజకీయ పార్టీల పేర్లతో ఎన్నికలలో పాల్గొనాల్సిన అవసరము లేదని కొంతికాలము నేను అభిప్రాయపడుచుంటిని. పురపాలక సంఘ ఎన్నికలు ప్రకటితమైనపుడు నేను నా పార్టీలో గల మిత్రులకు, యితర పార్టీల నాయకులకు నా అభిప్రాయము తెలియచేసితిని. ముఖ్యమైనమూడుపార్టీలు కాంగ్రెసు ప్రజా సోషలిస్టు, కమ్యూనిస్టులకు కొంచెమించుగా మూడు భాగములుగా స్థానములు లభించునని వాటిలో యే రెండు పార్టీలైనా సహకరించని యెడల ఓటర్లకు సుపరిపాలన కలిగించ లేమని గూడా మనవి చేసితిని. కాని నా సూచనను, ఏరాజకీయ పార్టీవారు ఖాతరు చేయలేదు. నామినేషన్లు దాఖలు అయిన తరువాత 10-9-52వ తేదీన అన్ని పార్టీల అభ్యర్థులను ఆహ్వానించి పార్టీ కతీతంగా అతీతమైన కౌన్సిలును ఎన్నుకోవలసిన అవశ్యకతను గురించి విజ్ఞప్తి చేశాను. ఇది కూడా గాలికి పోయింది. ఎన్నికలలో ఏ పార్టీకి ఎన్ని స్థానములు లభించినదీ, దేనికి మెజార్టీలేనిది తెలిసిన విషయమే."

గాలి, వెలుతురే ఆహారంగా బతుకుతున్న బాలిక

మెర్క్రా, అక్టోబరు 29: ఇక్కడికి 12 మైళ్లి దూరంలోవున్న సుంతికుప్ప అనే గ్రామంలో 16 యేళ్లయువతి ఒకతే 6 నెలలుగా అన్నపానాలు తీసుకోవటం లేదనీ, ఈ నిరంతరోపవాసాలవల్ల ఆమె ఎంతమాత్రం కృశించకపోగా, ఎప్పటి ఉత్సాహంతో ఓపికతో ఇంటిపనులు చేసుకుంటోందనీ, ఇదివరకు ఎన్నడూ కనివిని ఎరుగని ఈ అద్భుతాన్ని మన వైద్య ప్రవీణులు శాస్త్రజ్ఞులు పరిశోధించవలసి వుందనీ, పార్లమెంటు సభ్యుడు సోమన్న గారు ఈవేళ ప్రకటించారు.

ఆ పిల్లను తాము స్వయంగా చూచినట్లున్నూ తన దృష్టికి ఆమెచిక్కినట్లు గాని, రోగిష్ఠురాలువలె గాని కన్పించలేదనీ, ఆయన తెలియజేశారు. తలిదండ్రులు అనేకసార్లు ఆమెచేత బలవంతంగా తిండి తినిపించారు. కాని లోభలికి ఆహారపదార్థం ఏది పుచ్చుకున్నా, ఆమెకు ఇమడదు. వెంటనే జబ్బుపోతుంది. కొంతమంది వైద్యులు ఆమెను పరీక్షించిచూచారు గాని ఏమీ చెప్పలేకపోయినారట.

పారిశ్రామికంగా వెనుకబడిన రాష్ట్రాలు

కేంద్ర ప్రభుత్వ పథకం

ఎర్నాకులం, అక్టోబరు 28: పారిశ్రామికంగా వెనకబడివున్న రాష్ట్రాలలో పరిశ్రమలను ప్రారంభించడాన్ని గూర్చి ఒక పథకాన్ని తయారు చేయవలసిందిగా తాను తన సహచారులను కోరివున్నట్లు కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నెడిచ్చట వ్యక్తం చేశారు.

ఆంధ్రరాష్ట్రి సాధనోపాయం

విద్యామంత్రి కృష్ణారావుగారి సలహా

భీమవరం, అక్టోబరు 29: మద్రాసు రాష్ట్ర విద్యాశాఖామంత్రి డా॥ ఎం. వి. కృష్ణారావుగారు యివాళ యిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ఆంధ్రరాష్ట్రం విషయం మాట్లాడుతూ విభిన్నసంఘం ఏర్పడేటప్పుడు మనం అంగీకరించినట్లుగా నిర్వివాద ప్రాంతాలతోనే రాష్ట్రం యేర్పడుచుకోవాలని ప్రయత్నిస్తే, ఆంధ్ర రాష్ట్రం ప్రజాభిలాష ప్రకారం త్వరలోనే ఏర్పడుతుంది. అని సలహాఇచ్చారు.

భాష ప్రాతిపదికగా రాష్ట్రాలు పునర్విభజన తనఅభిలాష అని ఈసందర్భంలోనే చెప్పారు.

మద్రాసు విషయం ప్రస్తావించి ఇలా చెప్పారు: ఆంధ్రరాష్ట్రం నిర్మించడానికి ముందుగా మద్రాసు భవిష్యత్తు తేలాలని మరతు పెట్టడం ఆచరణయోగ్యమైన పద్ధతిగాదు. మద్రాసును వదులుకోవడానికి మనం అంగీకరించి నప్పుడు, మద్రాసు భవిష్యత్తు ముందు తేలాలని మరతు విధించగూడదు కూడా. అదీగాక మద్రాసుపై, ఆంధ్రులకు, అరవలకు, తెదితెరులకు యే హక్కులున్నవి, అన్న విషయాలు మళ్ళీ తిరుగదోడితో, సహజంగా తీవ్ర భేదాభిప్రాయాలు ఉత్పన్నమాయయి. తప్పనిపరిగా ఆంధ్ర రాష్ట్ర నిర్మాణంలోదీర్ఘకాలం వాయిదా పడుతుంది. ఈ భేదాభిప్రాయాలన్నీ, పరిష్కార మయ్యేవరకూ, అన్నిభాషా రాష్ట్రాల నిర్మాణం జరిగేంతవరకూ మనం వేచిఉండటమోలేదోనిర్ణయించుకోవాల్సి ఉంటుంది. మిగతా భాషా రాష్ట్రాల కంటె ముందుగా ఆంధ్ర రాష్ట్రం యేర్పడాలనుకుంటె, ఆంధ్రులు, సరస మైన ఆచరణీయ మైనవిధానాన్ని అనుసరించాలి. రాష్ట్రం విషయంలో, రాయలసీమ అభిప్రాయాలు సర్కారు జిల్లాల ప్రజల అభిప్రాయంతో సమన్వయం కుదర్చడానికి ప్రయత్నం జరిగిందీ లేనిదీ సరిచూసుకొంటూ ముందుకు సాగాలి. అలా కాకపోతే పాత వివాదాలలో యే ఒక్కటినీ సమసిపోనివ్వక, వాటిని తిరుగుతోడితో, ఫలితం, రాష్ట్రం మరికొంత కాలం వాయిదా పడడం, మరిన్ని స్పృహలు కావడం తథ్యం. రాష్ట్రం విషయంలో ఆంధ్ర ప్రజల నెదుర్కొంటున్న సమస్యలివి. వాటిని పరిష్కరించుకోకుండా, సత్యాగ్రహానికి, ప్రత్యేక చర్యకు పూనుకొంటే, అవన్నీ, యిదివరకు మాదిరే నిష్ఫల మౌతాయి. మనల్ని, మన లక్ష్యానికి సన్నిహితం చేసేబదులు, మన వురోగమనానికి అడ్డుతగులుతాయి. రాయలసీమ సర్కారు ప్రజల అభిప్రాయం ఒక్కటయ్యే అవకాశాన్ని వమ్ముచేస్తాయి." అని కృష్ణారావు గారన్నారు.

సభలో మంత్రులకు ప్రశ్న పరంపర

భీమవరం, అక్టో 28: స్థానిక పురపాలక సంఘ కార్యాలయావరణలో, మద్రాసు మంత్రులు గౌ॥ యం. వి. కృష్ణారావు, శంకరరెడ్డిగారలకు సన్మానము చేయబడింది.

ప్రజల కోరికపై, మంత్రులిరువురూ పురమందిరంలో యేర్పాటు చేయబడిన బహిరంగ సభకు హాజరైనారు. సభకు మాగంటి సీతారామదాసుగారు అధ్యక్షత వహించారు. ఆంధ్రరాష్ట్ర సమస్యపై సభలో మంత్రుల నుద్దేశించి ప్రశ్నలవర్షం కురిపించారు. వీటికితోడు, పదులకొద్దీ చీట్లను పంపించారు. వీటన్నింటికి కృష్ణారావుగారు సమాధానం చెబుతూ, రాజాజీసహా ప్రతిఒక్కరూ, తమిళ సోదరులు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని అభిలషిస్తున్నారని, రాష్ట్ర నిర్మాణానికి సంబంధించిన వివిధ విషయాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలియజేశారు. సభికులు యీ సమాధానానికి తృప్తిపడక, అన్నివిషయాలు వివరంగా చెప్పవంటిని కోరారు. యమ్. వి. కృష్ణారావుగారు, శంకర రెడ్డి గారు యిన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పడం సాధ్యంగాదనిచెప్పి సభినుండి సెలవు పుచ్చుకొని వెళ్ళారు. సభనుండి సరాసరి డబ్ల్యు. సి. జి. కళాశాలకు వెళ్ళారు. కళాశాల పాలకవర్గం సిబ్బంది మంత్రులకు విందు చేశారు.

శంకరరెడ్డిగారు గ. గోదావరి జిల్లా బోర్డు అధ్యక్షుడు సీతారామదాసు, మూర్తిరాజు ఎం. ఎల్. ఎ., నరసింహదేవర సత్యనారాయణగార్లతో కలిసి పాలకొల్లునుంచి నిన్న సాయంకాలం యిక్కడికి వచ్చారు. పురపాలక సంఘ కమిషనర్ ఆర్. రామకృష్ణయ్యగారు నాయుడు, వైద్యశ్రీ [illegible] గారలు స్వాగతమిచ్చారు. తరువాత పశ్చిమగోదావరిజిల్లా పంచాయితీల మహాసభలో పాల్గొనడానికి మంత్రులకు స్వాగతపత్రాలు సమర్పించబడినవి.

సభానంతరం, పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చారు. [illegible] పౌరసన్మానం ఇవ్వబడింది.

భీమవరం పురపాలక [illegible] యు. ఎల్. సి. ఎం. [illegible] ప్రక్కనవున్న 3 ఎకరాల స్థలం, అందు లోని తాలూకాబోర్డు లక్షకు పైగా నాలు, పత్రం ఉచితంగా ఇవ్వడానికి జిల్లాబోర్డు నిర్ణయించింది. [illegible] సంకయ్యగారు అంగీకరించారు. అధ్యక్షులు మాగంటి సీతారామదాసుగారు చెప్పారు.

తెనాలి ఛైర్మన్

చంద్రమౌళి సత్యనారాయణ గారు కాంగ్రెసు అభ్యర్థి

తెనాలి, అక్టోబరు 28: ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో గెలుపొందిన కొందరు కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెసు కార్యాలయమును, అలపాటి వంకటరామయ్యగారి అధ్యక్షతన సమావేశమై "ఛైర్మన్ పదవికి" చంద్రమౌళి సత్యనారాయణగారిని కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించారు. సభ్యులందరు కాంగ్రెసు ప్రమాణపత్రాలపై సంతకాలు పెట్టారు. వంకటరామయ్యగారు సభ్యులకు కృతజ్ఞత తెలిపారు.

అర్తూరు గ్రామంలో సభపై నిషేధం

144 వ సెక్షన్

హైదరాబాదు, అక్టోబరు 30:- నవంబర్ 28 నుంచి ఒక వారంరోజుల వరకూ నిజామాబాద్ జిల్లా అర్తూరు గ్రామంలో సభలు, సమావేశాలు మొదలైనవన్నీ నిషేధించబడ్డవి. ఒక పోలీస్ కాన్‌స్టేబుల్ వ్యక్తిగత స్పర్థలమీద మరొక వ్యక్తిని కాల్చి, గ్రామస్థుల చేత చంపబడటమే దీనికి కారణం.

ప్రజలు పోలీసు స్టేషన్‌మీద పడి అందులో దాక్కున్న కాన్‌స్టేబులును బయటికి లాగి సందర్భంలో మరొక కాన్‌స్టేబుల్, రైటర్ గాయపడి ఆస్పత్రిలో జేర్చబడ్డారు. ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

కడపవిద్యార్థి ఆత్మహత్య

కడప: అక్టోబరు 29: ఇక్కడి యూనియన్ కమిషన్ హైస్కూలులో హయ్యర్ గ్రేడు డ్రాయింగు చదువుతున్న (రాజంపేట తాలూకా) కె. సుబ్బారాయుడు అను 20 ఏండ్ల విద్యార్థి, సిగ్నల్ స్థంభమువద్ద మద్రాసుబెజ్వాడ ఎక్స్‌ప్రెస్ క్రిందపడి మరణించాడు.

జీవితంపై రోత పుట్టి ఆత్మహత్య చేసుకొంటున్నానని, తన శవానికి తన మర్యాదలలో అంత్య సంస్కారములు జరపాలని, తెలుపుతూ అతను ఒక ఉత్తరం వ్రాసి దగ్గర ఉంచుకొన్నాడట. స్వ. వి.

పిల్లిగొల్లపాలెంలో దొంగసారా స్వాధీనం

బందరు, అక్టోబరు 27: బందరు టౌన్ (1 నెంబరు) ప్రొహిబిషన్ స్పెషల్ సబ్ ఇన్‌స్పెక్టరు జి. మాధవశెట్టి, డిప్యూటి ప్రొహిబిషన్ ఆఫీసరు కె. శంకరరావుగారు, 24 వ తేదీ రాత్రి పిబ్బందితో వెళ్ళి పిల్లిగొల్లపాలం గ్రామంవద్ద ఇత్తడిబిందెలో షుమారు 10 గ్యాలన్ల తెస్తున్న సారాను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేశారు. మరునాడు బందరు స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరిచారు. స్వ. వి.

దేవాలయముల నుండి విరాళములు

కార్పరేషన్ ప్రతిపాదనకు ప్రభుత్వ నిరాకరణ

మదరాసు, అక్టోబరు 30: శ్రీ పార్థసారథిస్వామి, కపాలీశ్వర దేవాలయము, గిండీలోని లిటిల్ మౌంట్ చర్చి నుండి ఉత్సవసమయములలో శాశ్వతరీతి ఏర్పాట్లు చేయుటకు అయ్యే వ్యయం క్రింది విరాళములు వసూలు చేయాలనే కార్పరేషన్ ప్రతిపాదనను మదరాసుప్రభుత్వం నిరాకరించింది.

కపాలీశ్వర దేవాలయమునుండి రు 600 లు, పార్థసారథి గుడినుండి రు 160 లిటిల్ మౌంట్ చర్చినుండి రు 300 లు కార్పరేషన్ వసూలు చేయుటకు అధికారమును కోరింది.

ప్రభుత్వి ధర్మాదాయాల కమిషనర్ ప్రజారోగ్య డైరెక్టరుతో సంప్రదించిన మీదట పుత్తర్వు జారీచేసింది.

కపాలీశ్వరగుడి విషయంలో కార్పరేషన్‌కు ఉత్సవసమయంలో రోడ్ మార్జిన్‌ను అద్దెకు ఇవ్వడం ద్వారా 1950-51 లో రు 2300 వచ్చింది. ఖర్చు 991-13-0 అయింది కనుక ఖర్చుకంటె ఆదాయం ఎక్కువగ వున్నందున విరాళంకోరటం కార్పరేషన్‌కు సబబు కాదని ప్రభుత్వం పుత్తర్వులో పేర్కొన్నది.

పార్థసారథి గుడివిషయంలో ఖర్చు చాల స్వల్పమనుటయేగాక గుడిఆస్తి [illegible] క్రింద రు. 5 వేలు చెల్లిస్తున్నందున విరాళము విధించవలసిన అవసరం లేదని ప్రభుత్వం సూచించింది.

ఆర్థికస్థితి బాగుపడేవరకు లిటిల్ మౌంటు చర్చినుండి విరాళము వసూలు చేయుటకు వీలులేదనికూడ ప్రభుత్వం కార్పరేషన్‌కు తెలియజేసింది.

మదరాసు లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ

మదరాసు, అక్టో 31: మదరాసు లెజిస్లేచర్ కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ నవంబరు 1 తేదీ ఉదయం 9 గంటలకు యు నైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంటు జనరల్ బాడీ 2 తేదీ సాయంత్రం పార్టీ కార్యాలయంవద్ద సమావేశమౌతాయని కార్యదర్శి శ్రీ పి. వెంకటస్వామిగారు తెలుపుతూ [illegible]

దేశభాషలకు దేవనాగరి లిపి

ప్రధానమంత్రి సూచన

న్యూఢిల్లీ, అక్టోబరు 29: "సమానభావమున, పరస్పర గౌరవభావమున, విశ్వమానవ సోదరభావమున ప్రజలు పరస్పరము సహకరించడం నేర్చుకోవాలి. కలిసిపనిచేయడం నేర్చుకోవాలి" అని ప్రధాని పండిత నెహ్రూ బాలబాలికాభటులకు శిక్షణ గరపే 300 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు సమావేశమైవున్న సభలో ఉపన్యసిస్తూ ఉద్బోధించారు.

దేశంలో బాలబాలికాభటోద్యమమును బలపరచడానికి, వ్యాపింపజేయడానికి మార్గాలు ఆలోచించే ఉద్దేశ్యంతో వీరు యిక్కడ సమావేశమవుతున్నారు. ఈ సభిరోజులు జరుగుతుంది. బాలబాలికాభటులను ఉద్బోధిస్తూ ప్రధాని యింకా ఇలా అన్నారు: "సేవాదర్శము మంచిదే. కాని యితరులతో సహకరించేభావము, ఇతరులతో కలిసి పనిచేసేభావము మీరు అలవరచుకోవలెనని కోరుతున్నాను. ఇతరులభావమును అర్థం చేసుకొని, మేము ఎక్కువ, ఇతరులు తక్కువ అనే అహంకారం విడవాడి, ఇతరులతో కలిసి పనిచేయడం ఉత్తమోత్తమమైన సేవ. ఇట్టి పరస్పర సహకారభావం వున్నప్పుడే నవభారత భవిష్యత్తు ఉజ్వలంగా వుంటుంది. పంచవర్షప్రణాళిక, కమ్యూనిటీ ప్రాజెక్టులు నవభారతానికి పునాదులు వేసే విధాగా వున్నాయి. ఇకముందు మీరు సభలు చేసేటప్పుడు ఆసామ్ బాలబాలికాభటులనుగూడా ఆహ్వానించాలి. ఇదివరలో వారిని అశ్రద్ధచేస్తూ వచ్చారు. తాముగూడా భారతదేశంలో చేరినవారనే భావం వారికి కలిగించాలి. ఆసామ్ ఒకమూల వున్నది. వారిని గూర్చి మనము, మనలనుగూర్చి వారు తెలుసుకోవడం అవసరము. భారత దేశమనే పెద్దకుటుంబంలో తాముగూడా ఒక భాగమని వారు భావించేటట్లు చేయాలి.

ప్రాంతీయ లిపులస్థానే దేవనాగర లిపి

ఇంగ్లీషులోనూ, హిందీలోనుగూడా ఉపన్యసించాల్సిందని కోరగా రాష్ట్రీయలిపులస్థానాన్ని దేవనాగరి ఆక్రమిస్తే ప్రజలు రెండుమూడు భాషలను సులభంగా నేర్చుకోవీలవుతుందని చెప్పుతూ ప్రధాని ఇలా అన్నారు: "భారత ప్రజలలో విశేషభాగం రెండుభాషలను మూడు భాషలనుగూడా నేర్చుకోవాల్సిన సమయం వచ్చింది. ప్రాంతీయ భాషలు దేవనాగరిలిపిని అవలంబిస్తే రెండుమూడు భాషలను సులభంగా నేర్చుకోవచ్చు. కొన్ని ప్రాంతీయ లిపుల స్థానాన్ని దేవనాగరిలిపి ఆక్రమిస్తే చాలాబాగా వుంటుంది. కొన్ని ప్రాంతీయ భాషలను దేవనాగరిలిపిలో వ్రాసి లిపుల సంఖ్యను తగ్గించే ప్రయత్నమైనా జరగాలి. ఇటీవల నేను ఆసామ్‌లో పర్యటించినప్పుడు ఒక ఖాసీ పిల్లవాడు నావద్దకు వచ్చి ప్రాథమిక పాఠశాలలో ఖాసీని లాటిన్‌లోను ఆసామీస్‌ను బెంగాలీని పోలిన భాషలోను, హిందీని దేవనాగరి లిపిలోను నేర్చుకోవాల్సి వచ్చిందని అన్నాడు. ఇంగ్లీషుగూడా నేర్చుకోగోరాడు. ఆసామీస్‌ను దేవనాగరి లిపిలో నేర్చుకోగూడదా? అని అడిగాడు. ఈ సూచన మంచిదేనని నేను అనుకొన్నాను."

మదరాసు ధరలు

మదరాసు, అక్టోబరు 31:

బంగారు-వెండి నేటిసుధ్యాహ్నం 1 గంటకు సవరను 1-కి ఎక్సర్ఢుబొమ్మ సేల్సుటాక్సుతో సహా	రు. 62-8-0
పెట్లాబంగారు తులం	రు. 85-0-0
మూస బంగారు	రు. 84-8-0
సీమవెండి తులం 100 కి	రెడి 158-0-0
వెండి తులం 1-కి	రు. 1-10-0

వేరుశనగ:

(531 పౌ॥ 1-కి ఎక్సుకోస్తా గిడంగులు మెషిన్- సేల్సుటాక్సుతో సహా)

పెద్దసరు	రు. 164
ఉత్తరపు సరుకు	రు. 167
వేరుశనగనూనె ఏక్సుపెల్లర్ బిలో 9% (500 పౌ.)	రెడి చిల్లరధర రు. 320
టెంకాయనూనె (37½ పౌనులు గల అంబుమార్కు	రు. 33-0-9
ఎం.ఎన్. బ్రాండ్ డబ్బా)	32-8-9
ఎన్. ,,	రు. 31-8-9

హైద్రాబాద్ మార్కెట్ ధరలు

(సప్లయిదారు సుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం.)

హైద్రాబాద్, అక్టోబరు 31:

బంగారం తు. 1-కి	99-4-0
వెండి 100 తు.	179-0-0
పసుపు పల్లా	35-55
పెసలు	54-0-0-57-12-0
కందులు	54-0-0, 60-0-0
మినుములు	63-0-0-64-0-0
లంకలు	57-0-0-57-8-0
ఉలవలు	53-0-0-[illegible]-0-0
కందిపప్పు పెద్దది	[illegible]-77
కందిపప్పు

ప్రకటన

K.S.P. JADI BEEDI
REGISTERED.NO.115353
UNDER TM. ACT 1940.

పై ట్రేడ్ మార్కు చట్టప్రకారము వేలూరు, K. S. పెరియస్వామి మొదలియార్ కు చెందియున్నది. దీనిని ఎవరు గాని దురుపయోగ పరచిన యెడల చట్టప్రకారము చర్యకు బాధ్యులు కాగలరు.

వి. ఆర్. వెంకటేశన్,
ట్రేడ్ మార్కున్న ఎటర్నీ
వేలూరు, యస్. ఎ.

"పంచాయితీలకు భూమి శిస్తు 4 గోపంతులివ్వాలి"

కృష్ణాజిల్లాపంచాయితీమహాసభ: సత్యనారాయణగారి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, అక్టోబరు 29: నేడిక్కడ జరిగిన కృష్ణాజిల్లా పంచాయితీల ప్రథమ మహాసభకు అధ్యక్షతవహించిన నరసింహదేవర సత్యనారాయణగారు ప్రభుత్వం తక్షణమే తమ నిబంధనలనుమార్చుకొని ఏప్రదేశములో సైనా వసూలు చేసిన భూమిశిస్తులో ¼ వ భాగం ఆప్రదేశములోని పంచాయితీలకు యివ్వవలెనని ప్రస్తుతం పంచాయితీలకు అనుమతించిన పన్నుల వల్ల లభించే ధనం చాలా స్వల్పం గనుక యీ విధంగా వాటి ఆదాయం పెంచి, గ్రామ అభివృద్ధి కార్యక్రమముల సులభముగా అనులరుపుటకు తోడ్పడవలెనని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రప్రభుత్వం తమ ఆదాయంలో హెచ్చుభాగమును గ్రామాభివృద్ధికోసం వినియోగించకపోతే పల్లెప్రాంతాలలో కరవు, రోగం యిత్యాది పీడలు తాండవించునని హెచ్చరించారు. పంచాయితీలలో రహస్య ఓటింగుపద్ధతి అమలుజరపాలని, మేజరు, మైనరు పంచాయితీలన్న వ్యత్యాసం పోవాలనిగూడా, అధ్యక్షులు తమ ప్రసంగంలో తెలిపారు.

మహాసభ యీ సాయంత్రం విజయవాడ రామమోహన లైబ్రరీ హాలులో జరిగింది.

జిల్లాలోని మొత్తం 228 పంచాయితీలలోను షుమారు 100 మంది పంచాయితీబోర్డు అధ్యక్షులు మహాసభకు హాజరయ్యారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ ఆలూరు వెంకటరత్నంగారు ప్రతినిధులను, మంత్రిగారిని ఆహ్వానిస్తూ ప్రసంగించారు.

మంత్రి శంకరరెడ్డిగారి ప్రారంభోపన్యాసం

మహాసభను ప్రారంభిస్తూ స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీనాయకంటి శంకరరెడ్డిగారు గ్రామస్థులలో ఐకమత్యమును పెంపొందించుకో వలయునని విజ్ఞప్తి చేశారు.

పంచాయితీల చట్టానికి చేయతలపెట్టిన మార్పులు మంత్రివర్గము మొత్తమునకు సంబంధించిన విషయమని, తాను యిప్పుడేమీ చెప్పజాలనని, యేమైనా గ్రామాలలోని పరిస్థితులు, పాత అనుభవాలను గుర్తించుకొనే యే మార్పులైనా చేయబడగలవని శ్రీ శంకరరెడ్డిగారు అన్నారు.

కొన్ని కొన్ని పంచాయితీలకు ఓటర్హిర్గనుగాని, సూపర్ వైజరులనుగాని నియమించవలసినదనను గోర్కెనుగూర్చి ప్రస్తావిస్తూ కొన్నిచోట్ల ప్రయోగార్థంగా వేయడం జరిగిందని, ఆ అనుభవాలను దృష్టిలో నుంచుకొని, తగినంత మంది పాంతికతగా శిక్షణ పొందిన వారు ఉన్నప్పుడు ఆ విషయం పరిశీలించగలమని అన్నారు.

గ్రామాలు బాగుపడితేనే గాని దేశం బాగుపడదని, గ్రామ ప్రజలు ఐకమత్యంగాను, ధీరోదాత్తంగా ప్రవర్తించవలయునని విజ్ఞప్తి చేశారు.

చిన్న పంచాయితీల ఎన్నికలను గూర్చి ప్రస్తావిస్తూ బాలెట్ విధానాన ఎన్నికలు జరుపుటకు చాల కాలం పడుతుందని, చాల ఖర్చు గూడా అవుతుందనీ అన్నారు.

అధ్యక్షోపన్యాసం

మహాసభకు అధ్యక్షులు వహిస్తూ శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు యిలా అన్నారు:

గడచిన ఫాలుగా చట్టములో ఎన్ని మార్పులు చేసినా పంచాయితీలకు సరైన పునాది లేర్పడకపోవడం, చాలా దురదృష్టం. బ్రిటిష్ పాలనలో శతాబ్దం పైగా అశ్రద్ధచేయబడి జీవన్మృతులైన పంచాయితీలకు, స్వాతంత్ర్య సముపార్జానంతరం దేశపునరుద్ధరణ ప్రయత్నాలలో ప్రధానపాత్ర నీయవలసి వచ్చింది.

1920 వ సం॥ రపు పంచాయితీ చట్టము ఎంతో ప్రజోపయోగకరముగా రచింపబడి ఆమోదింప బడినది. ఈ చట్టమునందు, పంచాయితీలకు పన్నులు విధించుకొను అధికారమివ్వబడి, గ్రామీణులకు ప్రయోజనకరమగు పనులు చేసికొను స్వాతంత్ర్యమివ్వబడినది.

దురదృష్టవశాత్తు, 1920 సం॥ రపు పంచాయితీ చట్టము రద్దుచేయబడి, పంచాయితీ లన్నియు 1930 సం॥ రపు చట్టము ప్రకారము స్థానిక సంస్థలలో ఐక్యము చేయబడినవి. ఈ చట్టములో పంచాయితీలు, తమ సత్వమును, వ్యక్తిత్వమును, కోల్పోయినవి. రిజిస్ట్రారు గారలు సదవి పూర్తిగా బర్తరఫు చేయబడి. అయన అధికారము లన్నియు తమ వ్యవహార సంస్థల ఇన్స్పెక్టరుకు దత్తమవుతూర్చిదించే స్థానికసంస్థల చాయారక్షణ సల్ హెరాల్డువా పంచాయితీలు పూర్తిగా మాం రాష్ట్రం లో ఆయితీలను స్థానిక ఇచ్చారని తెలుపు కటాక్షం నీకీ ... యిప్పటికి ... ఇంక ఈ ఓటింగు పద్ధతి ... కు ప్రయత్నములు ... పై వ్యాయం ... సమీపించుచున్నవి. ... పరుగు కొలమంత ... సమీపించుచున్నవి. ... పరుగు కొలమంత ... సమీపించుచున్నవి. ... పరుగు కొలమంత